తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : రచ్చం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

24 జనవరి 2025

సంపుటి : 213

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna






తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
24 జనవరి 2025
సంపుటి : 213
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టులో ఊరట

- రైతు మహా ధర్నాకు అనుమతి

హైదరాబాద్,
తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల వేళ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ పార్టీ భారీ రైతు మహా ధర్నా నిర్వహించేందుకు సిద్ధం కాగా.. పోలీసులు షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈనెల 21వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలో ఈ రైతు మహా ధర్నాను

-మిగతా 3 లో




## ఢిల్లీని డంపింగ్ యార్డులా మార్చిన ఆప్

- అక్రమ వలసదారులకు హారతి పట్టిన కేజ్రీవాల్
- ఎన్నికల ప్రచారంలో యూపి సిఎం యోగి విమర్శలు

న్యూఢిల్లీ,
దేశ రాజధాని దిల్లీని ఆప్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్‌లా మార్చేసిందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆరోపించారు. విదేశాల నుంచి అక్రమ వలసలను అడ్డుకోవడంలో విఫలమైందని విమర్శించారు.

-మిగతా 3 లో



## తెలంగాణలో పెరిగిన రాత్రి చలి

-తెల్లవారు జామున మంచుదుప్పటి
-ఉత్తర తెలంగాణలో మరి కొన్నిరోజులు ఇదే పరిస్థితి

హైదరాబాద్,
తెలంగాణలో చలి పంజా విసురుతోంది. ముఖ్యంగా రాత్రి కాగేనే చలి పెరగడంతో పాటు.. తెల్లవారుజామున భారీగా మంచు పడుతోంది. రాత్రి వేళ.. చలి చంపేస్తోంది. అయితే తెలంగాణ వాసులకు చలి గాలుల నుంచి ఇప్పుడప్పుడే ఉపశమనం

-మిగతా 3 లో



# తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ



### రూ.1.78 లక్షల కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందాలు

- ఈ ప్రాజెక్టుల వల్ల సుమారు 49,550 మందికి ఉద్యోగాలు
- బాగా పనిచేసిన తెలంగాణ రైజింగ్ నినాదం
- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌తో మరింత ఆకర్షణ
- పెట్టుబడుల్లో రికార్డు నమోదు చేసిన రేవంత్ బృందం

హైదరాబాద్,తరంగాలు
ప్రపంచ ఆర్థిక సదస్సు దావోస్ వేదికగా తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ పెట్టుబడుల రికార్డు నమోదు చేసింది. 16 ప్రముఖ కంపెనీలు సుమారు రూ.1.78 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ ప్రాజెక్టుల వల్ల సుమారు 49,550 మందికి ఉద్యోగాలు వస్తాయని

-మిగతా 3 లో



## ట్రంప్ ఆర్డర్‌తో గందరగోళం

-ఫిబ్రవరి 20కి ముందే పిల్లను కనాలన్న ఆత్రుత
-సిజేరియన్ల కోసం ఆస్పత్రులకు గర్భిణుల క్యూ

వాషింగ్టన్,
రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్‌తో విదేశీయులు ఆందోళన చెందుతున్నారు. అమెరికా


-మిగతా 3 లో

## ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తుతున్న భక్తజనం

- 29వ తేదీన ఒక్కరోజే 10 కోట్ల మంది రానున్న భక్తులు
- మౌనీ అమవాస్య సందర్భంగా ప్రత్యేకంగా 150 రైళ్లు

లక్నో,తరంగాలు
ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా అంగరంగ వైభవంగా జరుగుతోంది. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా కుంభమేళా.. ఈనెల 13వ తేదీన ప్రారంభం అయింది. మహా శివరాత్రి

-మిగతా 3 లో





## హామీల అమలులో వెనక్కి తగ్గేది లేదు

26 నుంచి నాలుగు పథకాలు అమలు చేసి తీరుతాం
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

సూర్యాపేట,తరంగాలు
: జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుంచి రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రారంభించి తీరుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

-మిగతా 3 లో

# ఇదేనా రేవంత్ ఇన్నోవేటివ్ ఆలోచన

- హైదరాబాద్ ఆధారిత కంపెనీలతో దావోస్‌లో ఒప్పందాలా.?
- పాలన అంటే ఇదేనా?
- నిజంగా సర్కస్‌లా ఉంది
- ట్విటర్ వేదికగా సీఎంపై కేటీఆర్ సెటైర్లు

హైదరాబాద్,తరంగాలు
రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. దావోస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో పలు కంపెనీలతో చర్చలు, ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే మేఘా, స్కైరూట్ ఏరోస్పేస్, కంట్రోల్‌ఎస్ వంటి పలు కంపెనీలతో వేల కోట్ల ఒప్పందాలు జరిగాయి. అయితే ఈ పెట్టుబడుల ఒప్పందాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. రేవంత్ సర్కార్‌పై సెటైర్లు వేశారు. హైదరాబాద్ ఆధారిత కంపెనీలను దావోస్ తీసుకెళ్లి ఒప్పందాలు చేసుకోవటమేంటని అన్నారు.

-మిగతా 3 లో



# విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరం

త్వరలో గ్రేటర్‌లో కలవనున్న 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు



హైదరాబాద్,తరంగాలు

హైదరాబాద్ మహా నగరం విశ్వ నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచంలోని టాప్ సిటీల్లో హైదరాబాద్ కూడా ఒకటిగా నిలుస్తోంది. లండన్, న్యూయార్క్ వంటి ప్రపంచస్థాయి నగరాలతో పోటీపడేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ట్రైసిటీలు ఉండగా.. నగర విస్తరణలో భాగంగా ఫ్యూచర్ సిటీ పేరుతో ఫోర్త్ సిటీని కూడా నిర్మిస్తున్నారు. దాదాపు 20 వేల ఎకరాల్లో ఈ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకోనుంది. ఇక నగర విస్తరణలో భాగంగా సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అయింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని పెంచాలని భావిస్తోంది. ఔటర్ రింగు రోడ్డు వరకూ జీహెచ్‌ఎంసీని విస్తరణపై దృష్టిపెట్టింది. 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లనను గ్రేటర్‌లో కలపాలని భావిస్తోంది. ఈ క్రమంలో సాధ్యాసాధ్యాలపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇప్పటికే మున్సిపల్ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా.. త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు సమచారం. జీహెచ్‌ఎంసీ కాకుండా ఓఆర్‌ఆర్ లోపల 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ నగరంతో పోలిస్తే అభివృద్ధిలో ఇవి వెనుకబడ్డాయి. నగరం వేగంగా విస్తరిస్తున్న క్రమంలో ఓఆర్‌ఆర్ వరకూ ఒకేవిధంగా అభివృద్ధి చేసేందుకు వాటిని జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది.

# మావోయిస్టుల పేల్చివేత కుట్ర భగ్నం

– కిలోల మందుపాతరను నిర్వీర్యం చేసిన బలగాలు




బీజాపూర్, తరంగాలు

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా బాసగూడలో మావోయిస్టుల కుట్రను భద్రతా దళాలు భగ్నం చేశాయి. బాసగూడ–ఆవపల్లి మార్గంలో పోలీసుల వాహనాలను పేల్చేందుకు మావోయిస్టులు అమర్చిన 50 కిలోల మందుపాతరను సీఆర్‌పీఎఫ్ దళాలు నిర్వీర్యం చేశాయి. హైవేపై సొరంగం తవ్వి కల్వర్టు కింద మావోయిస్టులు మందుపాతర అమర్చినట్టు అధికారులు తెలిపారు. ముందుగానే గుర్తించి నిర్వీర్యం చేయడంతో ప్రమాదం తప్పిందని చెప్పారు. ఛత్తీస్‌గఢ్–ఒడిశా సరిహద్దులో ఇటీవల భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్, నౌపాడ జిల్లాల్లో భద్రతాబలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో 20 మందికిపైగా మావోయిస్టులు మరణించారు. ఈ క్రమంలో మావోయిస్టుల కోసం పోలీసుల వేట కొనసాగుతోంది.

# కరీంనగర్ నుంచి రాజకీయ విమర్శలు బంద్

–అభివృద్ధి గురించే మాట్లాడుతానన్న బండి



కరీంనగర్,తరంగాలు

ఇప్పటినుంచి కరీంనగర్‌లో రాజకీయ విమర్శలు చేయనని అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన నిర్ణయం ప్రకటించారు. రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి, పోతుంటాయని, కానీ చేసిన అభివృద్ధి, మంచి పనులే శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. జెండా, ఎజెండాలను పక్కనపెట్టి అభివృద్ధి ధ్యేయంగా అన్ని పార్టీల నాయకులతో కలిసి పనిచేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావుతో కలిసి 14 వ డివిజన్ లో పలు పనులను, పద్మానగర్ లోని 16వ డివిజన్ లో నూతనంగా నిర్మించిన 'ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్' ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్‌కు ధీటుగా కరీంనగర్ ను?అభివృద్ధి చేస్తామన్నారు. ' స్మార్ట్ సిటీ నిధులు అనేక కారణాలవల్ల పూర్తిగా వినియోగం లోకి రాలేదు. ఇప్పుడిప్పుడే అవన్నీ ఖర్చు చేసి అభివృద్ధి చేసుకుంటున్నం. కేంద్రం నుండి తప్పకుండా నిధులు తీసుకొస్త . రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధుల కోసం కొట్లాడి సాధించుకుంటాం.' అని బండి సంజయ్? అన్నారు.

# తెలంగాణలో రహదారుల అభివృద్ధిపై కేంద్రం ఫోకస్

–చేగుంట నుంచి దుబ్బాక మీదుగా రాజన్నసిరిసిల్లకు నేషనల్ హైవేకు ఎంపీ రఘురందన్‌రావు హామీ




హైదరాబాద్,తరంగాలు

తెలంగాణలో రహదారుల అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే అనేక మార్గాల్లో కొత్త రహదారులు మంజూరు చేశారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న పలు జాతీయ రహదారులను కూడా విస్తరిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య అత్యంతం రద్దీగా ఉండే హైదరాబాద్–విజయవాడ రహదారిని 4 నుంచి 6 వరుసలుగా విస్తరించేందుకు ప్లాన్ చేస్తున్నారు. త్వరలోనే అందుకు సంబంధించిన పనులు ప్రారంభం కానున్నాయి. మరికొన్ని ప్రాంతాల మధ్య కొత్తగా రహదారులు నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని రహదారులు నిర్మిస్తుండగా.. మరికొన్ని రోడ్లను కేంద్రం నిర్మిస్తోంది. తాజాగా తెలంగాణలో మరో నేషనల్ హైవే నిర్మాణంపై కీలక హామీ వచ్చింది. చేగుంట నుంచి దుబ్బాక మీదుగా రాజన్నసిరిసిల్ల వరకు నేషనల్ హైవే నిర్మించాలని ఎప్పట్నుంచో డిమాండ్ ఉంది. ఈ విషయంపై స్థానికులు పలుమార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వినతులు కూడా సమర్పించారు. తాజాగా.. ఆ నేషనల్ హైవేపై మెదక్ ఎంపీ రఘనందన్ రావు కీలక హామీ ఇచ్చారు. జాతీయ రహదారి నిర్మాణం విషయాన్ని కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. స్థానిక ప్రజల ఆంకాంక్షల మేరకు రోడ్డు మంజూరయ్యేలా కృషి చేస్తానని అన్నారు. దుబ్బాక డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో పలువురు ఈ విషయంపై ఎంపీకి వినతిపత్రం అందించారు. చేగుంట –%సిరిసిల్ల మధ్య నేషనల్ హైవే చేపడితే రాష్ట్రంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడకు ఈజీగా చేరుకోవచ్చునని అన్నారు. వేములవాడ– హైదరాబాద్ మధ్య కూడా దూరం తగ్గుతుందని చెప్పారు. వారి వినతిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ రఘునందన్ రావు ఈ రహదారి అంశాన్ని తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. నేషనల్ హైవే మంజూరుకు తాను శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి రహదారి నిర్మాణంపై చర్చిస్తానని ఎంపీ రఘునందన్ రావు హామీ ఇచ్చారు. కాగా, ఎంపీ ప్రకటనతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా ఏళ్లుగా ఈ రహదారి నిర్మాణం కోసం పోరాడుతున్నామని చెప్పారు. త్వరితగతిన రహదారి మంజూరైతే.. ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోతాయని అంటున్నారు.

# ఉబర్, ఓలా సంస్థలకు నోటీసులు జారీ

ఒకే రూట్లో ఛార్జీల్లో వ్యత్యాసం




న్యూఢిల్లీ,తరంగాలు

ఉబర్, ఓలా వంటి యాప్‌లు ఒకే దూరానికి ఆండ్రాయిడ్‌లో ఒక ఛార్జీని, ఆపిల్ ప్లాట్‌ఫామ్‌లో వేరే ఛార్జీని వసూలు చేస్తుండటంపై ఇటీవల పెద్ద ఎత్తున చర్చ నడిచిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం తాజాగా స్పందించింది. ఈమేరకు పూర్తి వివరణ ఇవ్వాలని కేంద్ర వినియోగదారుల మంత్రిత్వశాఖ ఉబర్, ఓలా సంస్థలకు నోటీసులు జారీ చేసింది. వినియోగదారుల నుంచి ఫిర్యాదులు రావడంతో వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ సీసీపీఎ విచారణ చేపట్టింది. ఈ క్రమంలో తాజాగా చర్యలకు ఉపక్రమించింది. ఛార్జీల వసూలు, అందుకు అనుసరిస్తున్న పద్ధతుల గురించి వివరాలు ఇవ్వాలని నోటీసుల్లో కోరింది. వివక్షతకు సంబంధించి ఆందోళనల్ని పరిష్కరించాలని స్పష్టం చేసింది. ఆండ్రాయిడ్ ఫోన్ నుంచి క్యాబ్ బుక్ చేసిన వారితో పోలిస్తే ఐఫోన్ నుంచి బుక్ చేసిన వారికి ఎక్కువ ఛార్జీ పడుతుందా ? ఐఫోన్ వినియోగదారులను ధనికులుగా చూస్తూ కంపెనీలు కంపెనీలు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నాయా? చాలా కాలంగా వినియోగదారుల్లో ఈ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలే ఢిల్లీకి చెందిన ఓ వ్యక్తి ఈ ధరల్ని వేర్వేరు మొబైళ్లలో పోలుస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

అంతేకాదు ఇటీవల టైమ్స్ ఆఫ్ ఇండియా చేపట్టిన పరిశీలన లోనూ ఈ విషయం వెల్లడైంది. చెన్నై లోని మూడు రూట్లలో ఈ సంస్థ ప్రతినిధులు ఆండ్రాయిడ్, ఐఫోన్‌ల నుంచి ఒకే సమయంలో క్యాబ్‌లు బుక్ చేశారు. మూడు రూట్ల లోనూ ఆండ్రాయిడ్ నుంచి బుక్ చేసిన వారి కంటే ఐఫోన్ నుంచి బుక్ చేసిన వారికి ఎక్కువ ఛార్జీ పడింది. మదిపక్కం నుంచి వెలచెరి పియోనిక్స్ మాల్‌కు ఆండ్రాయిడ్ నుంచి క్యాబ్ బుక్ చేస్తే రూ.195 పడగా, ఐఫోన్ నుంచి బుక్ చేసిన వ్యక్తికి రూ.260 పడింది. టీనగర్ నుంచి ఎగ్మోర్‌కు ఆండ్రాయిడ్ యూజర్‌కు రూ.180 పడగా, ఐఫోన్ యూజర్‌కు రూ.344 పడింది. అవది నుంచి చెన్నై ఎయిర్‌పోర్టుకు ఆండ్రాయిడ్‌లో రూ. 961 పడగా, ఐఫోన్‌లో రూ. 1010 పడింది. ఈ వ్యవహారంపై స్పందించిన కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.

# దిల్‌రాజ్ నివాలంలో మూడోరోజూ సోదాలు

మహిళా అధికారి తీరుపై దిల్‌రాజు వాగ్వాదం



హైదరాబాద్,తరంగాలు

ప్రముఖ నిర్మాత దిల్ రాజు నివాసంలో ఆదాయపు పన్ను శాఖ ఉన్నతాధికారులు సోదాలు మూడో రోజు.. గురువారం కొనసాగాయి. డాక్యుమెంట్లు తనిఖీ చేస్తున్న మహిళా ఉన్నతాధికారితో దిల్ రాజు వాదనకు దిగారు. దీంతో సదరు మహిళా అధికారి ప్రతిస్పందించగా.. దిల్ రాజు సీరియస్‌గా అక్కడ నుంచి వేగంగా వెళ్లిపోయారు. సంక్రాంతి పండగ వేళ.. రామ్ చరణ్ హీరోగా దిల్ రాజ్ నిర్మాతగా గేమ్ చేంజర్ చిత్రం విడుదలైంది. అలాగే విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ హీరో హీరోయిన్లుగా తెరకెక్కినన సంక్రాంతి వస్తున్నాం చిత్రం సైతం రిలీజ్ అయింది. ఇక డిసెంబర్ తొలి వారంలో అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కిన పుష్ప 2 చిత్రం విడుదలైంది. చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకొన్నాయి. దీంతో ఆయా చిత్రాల నిర్మాతల నివాసాలు, కార్యాలయాలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఏక కాలంలో దాడులు నిర్వహించారు. అయితే దిల్ రాజ్ నివాసంలో తనిఖీలు ఇంకా కొనసాగుతోన్నాయి. మరోవైపు ఈ దాడుల్లో పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు ప్రచారం అయితే నడుస్తోంది. అదీకాక పుష్ప 2 చిత్రం సైతం భారీ విజయాన్ని సొంతం చేసుకొంది. దీంతో మైత్రీ మూవీ మేకర్స్ చిత్ర నిర్మాతలు నివాసాల్లో సైతం ఐటీ శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆ క్రమంలో ఇటీవల విడుదలైన చిత్రాలను ఎన్ని కోట్ల రూపాయిలతో నిర్మించారు. అంత నగదు ఎక్కడి నుంచి తీసుకు వచ్చారు. ఆయా సినిమాలకు ఏ మేర లాభాలు వచ్చాయి. పన్నుల రూపంలో ఎంత చెల్లించాల్సి ఉంది.. తదితర అంశాలకు సంబంధించి ఆ యా చిత్రాల నిర్మాతలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు.

# ఫ్లోరిడాలో రికార్డు స్థాయిలో మంచు

– 2100 విమాన సర్వీసులు రద్దు



న్యూయార్క్‌తరంగాలు

అమెరికాలోని పెన్సకోలా ప్రాంతంలో 5–12 అంగుళాల మేరకు రికార్డు స్థాయిలో మంచు కురుస్తున్నట్టు వాతావరణ శాఖ పేర్కొన్నది. అమెరికా దక్షిణ భాగంపై శీతాకాల తుపాను భారీగా కురుస్తున్నది. 1989 తర్వాత ఇదే అత్యధికమని వివరించింది. మంచు తుపాను కారణంగా అమెరికావ్యాప్తంగా 2100 విమాన సర్వీసులు రద్దు చేశామని అధికారులు పేర్కొన్నారు. టెక్సాస్, లూసియానా, మిసిసిపి, అలబామా, జార్జియా, సౌత్ కరోలినా, ఫ్లోరిడా రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో 10 అంగుళాల తీవ్రతతో మంచు కురుస్తున్నట్టు వెల్లడించారు. దట్టమైన మంచు కురుస్తుండటంతో న్యూయార్క్, జార్జియాలతోపాటు పలు రాష్ట్రాల్లో గవర్నర్లు ఎమర్జెన్సీని ప్రకటించారు. రోడ్లపై దట్టంగా మంచు పేరుకుపోవడంతో వాహనాలు నిలిచిపోయాయి. విపరీతమైన చలి కారణంగా టెక్సాస్, జార్జియా, మిల్వాకీలలో నలుగురు మరణించినట్టు ఏబీసీ న్యూస్ వెల్లడించింది. లూసియానాలోని న్యూ ఆర్లీన్స్ చుట్టూ మంచు తుపాను తీవ్రత అధికంగా ఉన్నట్టు అధికారులు పేర్కొన్నారు. దీంతో అక్కడ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు మూసివేశామన్నారు. లూసియానా గవర్నర్ జెఫ్ లాండ్రీ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు రోజురోజుకు తీవ్రంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దట్టమైన హిమపాతం కారణంగా ప్రజలు అత్యవసరం అయితే తప్ప రోడ్డపైకి రావద్దని సూచించారు. ఆర్కిటిక్ వైపు నుంచి వీస్తున్న అతిశీతల వాయువుల వల్ల అమెరికా తూర్పు తీరంపై మంచు దట్టంగా పరుచుకుంటోంది.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

(మొదటి తరువాయి)


ప్రభుత్వం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, ఆశాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తదితరులు దావోస్ పర్యటనలో పాల్గొన్నారు. దాదాపు నాలుగురోజుల పర్యటనలో సిఎం రేవంత్ బృందం బిజీగా గడిపింది. అనేక కంపెనీలతో చర్చలు జరిపి పెట్టుబడులను ఆకర్శించింది. తెలంగాణ రైజింగ్ నినాదాం బాగా కలసివచ్చింది. అలాగే హైదరాబాద్‌కు ఉన్న బ్రాండ్ ఇమేజ్ కూడా పనికి వచ్చింది. దీంతో పలు కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపాయి. ప్రధానంగా 6 ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు జరిగాయి. సన్ పెట్రో కెమికల్స్ సంస్థ భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టుల ఏర్పాటుకు ముందుకు వచ్చింది. నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ప్లాంట్లు. 3400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో విద్యుత్తు ఏర్పాటు చేయనుంది. . 5440 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు. రూ. 45,500 కోట్ల పెట్టుబడులు.. 7వేల ఉద్యోగాల కల్పనకు అవకాశం ఏర్పడింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ద్వారా ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్లలో భారీ పెట్టుబడులు రానున్నాయి. రూ.60,000 కోట్ల భారీ పెట్టుబడికి అమెజాన్ ముందుకు రావడం విశేషం. ఇకపోతే కంట్రోల్ ఎస్ తెలంగాణలో అత్యాధునిక ఏఐ డేటాసెంటర్ క్లస్టర్ ఏర్పాటుచేయనుంది. 400 మెగా వాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. రూ. 10,000 కోట్ల పెట్టుబడితో 3,600 మందికి ఉపాధి దక్కనుంది. జేఎస్ డబ్ల్యూ సంస్థ రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయనుంది. రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది. రూ.800 కోట్ల పెట్టుబడులు, 200 ఉద్యోగాలు దక్కనున్నాయి. స్కైరూట్ ఏరో స్పేస్ సంస్థ కూడా తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు కోసం రూ.500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఇకపోతే మేఘా ఇంజినీరింగ్ మూడు కీలక ఒప్పందాలు చేసుకుంది: రాష్ట్రంలో 2160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ ప్రాజెక్టు. అనంతగిరిలో వరల్డ్ క్లాస్ లగ్జరీ వెల్‌నెస్ రిసార్ట్ ఏర్పాటు చేయనుంది. రూ.15000 కోట్ల పెట్టుబడులతో , 5,250 మందికి ఉపాధి రానుంది. హెచ్‌సీఎల్ టెక్ సెంటర్ హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. దీంతో. 5వేల మందికి ఉపాధి కలుగనుంది. హైదరాబాద్‌లో విప్రో కంపెనీ విస్తరణ చేపట్టనుంది.. గోపన్‌పల్లి క్యాంపస్‌లో కొత్త ఐటీ సెంటర్ ద్వారా 5వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ క్యాంపస్ విస్తరణకు అంగీకరించింది. పోచారంలో ఐటీ క్యాంపస్‌లో కొత్త సెంటర్ ద్వారా రూ.750 కోట్ల పెట్టుబడులు.. 17,000 ఉద్యోగాలు దక్కనున్నాయి. ఇకపోతే యూనిలివర్ కంపెనీ కామారెడ్డి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్ ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలో బాటిల్ క్యాప్‌లను ఉత్పత్తి చేసే కొత్త తయారీ యూనిట్ ఏర్పాటుతో దాదాపు వెయ్యి మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్ ఎర్పాటుకు అంగీకరించింది. . 300 మెగావాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ ఏర్పాటుకు. రూ.15,000 కోట్ల పెట్టుబడులు పెటటనుంది. అమెరికాకు చెందిన కంపెనీ ఉర్సా క్లస్టర్స్ అత్యాధునిక అర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్‌ను స్థాపించనుంది. రూ. 5000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ప్రపంచ అగ్రగామి సంస్థ బ్లాక్‌స్టోన్ హైదరాబాద్‌లో 150 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం 4,500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. అక్షత్ గ్రీన్ టెక్ (మైత్రా ఎనర్జీ గ్రూప్ కంపెనీ) అత్యాధునిక సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం రూ.7,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలో పేరొందిన ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ కంపెనీ దాదాపు 800 మంది ఉద్యోగులు పనిచేసేందుకు వీలుగా హైదరాబాద్‌లో నూతన కార్యాలయం ఏర్పాటుకు ముందుకు వచ్చింది. సంగారెడ్డిలో ప్రస్తుతమున్న సుహానా ప్లాంట్ పక్కనే కొత్తగా ఎక్సెలెన్స్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. మొత్తంగా అనేక ఒప్పందాలు, పెట్టుబడులతో తెలంగాణ దావో వేదికగా మంచి స్పందనను సంపాదించింది. రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ఫలించాయనే చెప్పాలి.

# ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తుతున్న భక్తజనం

(మొదటి తరువాయి)

సందర్భంగా వచ్చే నెల 26వ తేదీతో ముగియనుంది. ఇప్పటికే కోట్లాది మంది భక్తులు గంగా, యమునా, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానాలు ఆచరించారు. అయితే ఈ 45 రోజుల మహా కుంభమేళాలో భాగంగా ఈనెల 29వ తేదీన ప్రత్యేక రోజు అని చెబుతున్నారు. మౌనీ అమావాస్య సందర్భంగా మహా కుంభమేళాకు 10 కోట్ల మంది భక్తులు రానున్నట్లు యూపీ ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తోంది. ఇందుకోసం కోట్లాది మంది భక్తులు రానున్న నేపథ్యంలో అన్ని చర్యలు చేపట్టాలని.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక మౌనీ అమావాస్య సందర్భంగా మహా కుంభమేళాకు వచ్చే భక్తుల కోసం 150 ప్రత్యేక రైళ్లు నడిపేందుకు ప్రయాగ్‌రాజ్ రైల్వే డివిజన్ ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రయాగ్‌రాజ్‌లోని 9 స్టేషన్ల నుంచి అన్ని మార్గాల్లో ఈ స్పెషల్ రైళ్లు నడుస్తాయని అధికారులు బుధవారం వెల్లడించారు. ప్రయాణికుల సౌలభ్యం కోసం కలర్ కోడ్‌తో రైల్వే టికెట్లు, వసతి ఏర్పాట్లను కూడా సిద్ధం చేయనున్నట్లు వివరించారు.మౌనీ అమావాస్య సందర్భంగా ఇప్పటికే నడుస్తున్న రైళ్లతోపాటు అదనంగా 150 ప్రత్యేక రైళ్లను ఒకేరోజు నడపడం అసాధారణ విషయమని ప్రయాగ్‌రాజ్ రైల్వే డివిజన్ పీఆర్వో అమిత్ మాలవీయ వెల్లడించారు. మౌనీ అమావాస్య నాడు 10 కోట్లమందికి పైగా భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేయవచ్చని కుంభమేళా నిర్వాహకులు పేర్కొంటున్నారు. మరోవైపు.. యూపీ కేబినెట్ బుధవారం సమావేశం అయింది. ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళా జరుగుతున్న ప్రాంతంలోనే సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలో మంత్రులు సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు సీఎం మీడియాకు వెల్లడించారు. అనంతరం మంత్రివర్గ సహచరులతో కలిసి యోగి ఆదిత్యనాథ్ త్రివేణి సంగమంలో పుణ్యస్నానం చేశారు. మరోవైపు.. ఇప్పటిదాకా రికార్డు స్థాయిలో 9.25 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసినట్లు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు.

# ఢిల్లీని డంపింగ్ యార్డులా మార్చిన ఆప్



(మొదటి తరువాయి)

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీలో భాజపా ఏర్పాటు చేసిన ప్రచార ర్యాలీలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్నారు. వారికి అన్ని రకాల సౌకర్యాలను ఆప్ ప్రభుత్వం కల్పిస్తోంది. ఢిల్లీని డంపింగ్ యార్డ్‌లా చేసింది. యమునా నదిని మురికి కాలువగా మార్చింది. కుంభమేళా సందర్భంగా మంత్రులతో కలిసి ఇటీవల ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానం ఆచరించా. ఇక్కడున్న యమునా నదిలో కేజ్రీవాల్ మునగగలరా..? దీనికి ఆయన నైతికంగా సమాధానం చెప్పాలి' అని సీఎం యోగి డిమాండ్ చేశారు. 'నొయిడా- గాజియాబాద్ రోడ్లకు ఢిల్లీలోని అధ్వాన రహదారులకు చాలా తేడా ఉంది. ఢిల్లీలో మురుగు పొంగి పొర్లిపోతోంది. నీటి సమస్య కొరత ఢిల్లీ ప్రజలను వేధిస్తోంది. 24 గంటల విద్యుత్ సరఫరా చేయలేకపోతోంది. అంతేకాకుండా ప్రజల నుంచి మూడు రెట్లు ఛార్జీలు వసూలు చేస్తోంది. సోషల్ మీడియా, మీడియా సమావేశాల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది. అబద్ధాలు చెప్పడమే ఆప్ నేతలకు పని' అంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. కాగా.. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా.. 8న ఫలితాలు వెలువడనున్నాయి. దేశ రాజధానిలో హ్యాట్రిక్ విజయం కోసం ఆప్ శాయశక్తుల ప్రయత్నిస్తోంది. మరోవైపు.. కాంగ్రెస్, భాజపా అధికారం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి.

# హామీల అమలులో వెనక్కి తగ్గేది లేదు



(మొదటి తరువాయి)

ఇచ్చిన హామీని నిలబెటుటకోవడంలో వెనక్కి తగ్గమని అన్నారు. బిఆర్ఎస్ లాగా మాయమాటలు తమకు రావని కూడా అన్నారు. గురువారం కోదాడ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అథితిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానీ వారు ఆందోళన చెందొద్దని.. రేషన్ కార్డు జారీ నిరంతర పక్రియ క్లారిటీ ఇచ్చారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందుతోందని హామీ ఇచ్చారు. జనవరి 26 నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు నాలుగు పథకాలను అమలు చేసి తీరుతామని.. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్ దద్దమ్మలు ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ÷ర్ అయ్యారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ప్రతి పక్షాల మాటలు నమ్మి గందరగోళానికి గురి కావొద్దని ప్రజలకు సూచించారు. ప్రజా సంక్షేమం కోసం నేను, నా సతీమణి పద్మావతి నిరంతరం పని చేస్తామని పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టులో ఊరట

(మొదటి తరువాయి)

నిర్వహించాలని.. ముందుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధం కాగా.. అందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో బీఆర్ఎస్ వర్గాలు తెలంగాణ హైకోర్టుకు ఎక్కారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఈనెల 28వ తేదీన రైతు మహా ధర్నా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్‌కు అనుమతులు ఇచ్చింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ వర్గాలు సంతోషంలో ఉన్నాయి. ఈనెల 28వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో రైతు ధర్నా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైతు మహా ధర్నా నిర్వహించుకోవచ్చని హైకోర్టు తేల్చి చెప్పింది. ఇక బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే ఈ రైతు మహా ధర్నాకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఇతర నాయకులు హాజరు కానున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీ.. రాష్ట్రంలోని రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే మొదట.. ఈనెల 21వ తేదీన ఈ రైతు మహాధర్నా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినా.. అందుకు పోలీసులు అనుమతించలేదు. అయితే జిల్లాల్లో ప్రస్తుతం గ్రామ సభలు, సంక్రాంతి రద్దీ కారణంగా బందోబస్తు ఇవ్వలేమంటూ నల్గొండ జిల్లా పోలీసులు ఈ రైతు మహా ధర్నాకు అనుమతి నిరాకరించారు. దీంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులు.. ఈ రైతు మహా ధర్నా అనుమతి కోసం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు.. బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు అనుమతిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

# తెలంగాణలో పెరిగిన రాత్రి చలి

(మొదటి తరువాయి)

ఉండదు. అలాంటి వేళ.. భారత వాతావరణ విభాగం కీలక సమాచారం ఇచ్చింది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. హైదరాబాద్ నగర ప్రజలకు శీతాకాలపు చలి గాలుల నుండి ఇప్పుడప్పుడే ఉపశమనం లభించే అవకాశం లేదు. అంతేకాదు.. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ సైతం ప్రకటించింది. ఇక ఉష్ణోగ్రతలు రాత్రి పూట 11 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాలు, నిర్మల్, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్, ములుగు, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, ఉమ్మడి వరంగల్ జిల్లా, వికారాబాద్, మేడ్చల్ - మల్కాజిగిరి, హైదరాబాద్‌తో సహా తెలంగాణలోని వివిధ జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. ఇక రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, జనగాం, మహబూబాబాద్, భద్రాద్రి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు సైతం ఇదే వాతావరణం వర్తిస్తోందని స్పష్టం చేసింది. అయితే తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ఎ÷-లానింగ్ సొసైటీ ప్రకారం.. సంగారెడ్డి జిల్లాలో బుధవారం అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రత 9.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. మరోవైపు తెలంగాణలో ఉదయం పూట భారీగా చలి వేస్తోంటే.. మధ్యాహ్నం మాత్రం ఎండలు మాత్రం మండిపోతున్నాయి. ఇంకా ఉదాహరణగా చెప్పాలంటే.. ఉదయం పూట ఉష్ణోగ్రతలు10 డిగ్రీల లోపే ఉంటున్నాయి. కానీ మధ్యాహ్నం కాగానే ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతోంది. మధ్యాహ్నం సమయంలో ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల వరకు నమోదు అవుతోంది. హైదరాబాద్‌లో కనిష్టంగా16 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతోంటే.. గరిష్టంగా 32 డిగ్రీలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ చెప్పింది. అయితే ఈ భిన్న వాతావరణం వల్ల ప్రజలు.. సీజనల్ వ్యాధులతోపాటు ఇతర ఇబ్బందులకు గురయ్యే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది.

# ట్రంప్ ఆర్డర్‌తో గందరగోళం

(మొదటి తరువాయి)

అధ్యక్ష పగ్గాలను చేపట్టిన మొదటిరోజే వందకుపైగా కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకాలు చేశాడు. వీటిలో ముఖ్యమైనది.. జన్మతః పౌరసత్వం రద్దు కూడా ఉంది. ఈ క్రమంలో గర్భిణులు ఇప్పుడు ఫిబ్రవరి 20కి ముందే సిజేరియన్ ద్వారా పిల్లలను కనాలని చూస్తున్నారు. అమెరికాకు వలస వెళ్లిన వారు ఆ గడ్డపై పిల్లలకు జన్మనిస్తే.. ఆ చిన్నారులకు అక్కడి పౌరసత్వం లభించేది. ఆ చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. ఈ నెల 20తేదీన ప్రమాణస్వీకారం చేసిన ట్రంప్.. అదే రోజు వలసదారుల సిటిజెన్‌షిప్ రద్దు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. సంతకం చేసిన 30 రోజుల్లో ఇది అమల్లోకి వస్తుంది. అందుకు గడువు.. వచ్చే నెల ఫిబ్రవరి 20. అంటే ఫిబ్రవరి 19 వరకు యుఎస్‌లో జన్మించిన పిల్లలు మాత్రమే అమెరికన్ పౌరులుగా ఉంటారు. ఆ గడువు దాటితే ట్రంప్ ఆదేశాల ప్రకారం విదేశీయులు అమెరికా గడ్డపై పిల్లలకు జన్మనిచ్చినా అక్కడి పౌరసత్వం రాదు. ఈ క్రమంలో ఎనిమిది.. తొమ్మిది నెలల్లో ఉన్న గర్భిణీలు తమకు సిజేరియన్ చేయండి బాబోయ్ అంటూ అక్కడి ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. అలా ఆసుపత్రులకు వస్తున్న వారిలో భారతీయ జంటలే ఎక్కువున్నట్లు అక్కడి వైద్యులు చెప్తున్నారు. కొన్ని జంటలైతే ఏడో నెలలోనూ తమకు సిజేరియన్ చేయమని హాస్పిటళ్లకు వెళ్తున్నారట. ఏడో నెలలో సిజేరియన్ బిడ్డ ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని చెప్తున్నప్పటికీ, కొన్ని జంటలు తమను కన్విన్స్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని న్యూజెర్సీకి చెందిన ఓ డాక్టర్ మీడియాకు తెలిపారు.

# ఇదేనా రేవంత్ ఇన్నోవేటివ్ ఆలోచన

(మొదటి తరువాయి)

రేవంత్ సర్కార్ ఇన్నోవేటివ్ ఆలోచన, పాలన అంటే ఇదేనా? అని ప్రశ్నించారు. 'వినూత్న ఆలోచన అంటే ఏమిటి ? హైదరాబాద్ ఆధారిత కంపెనీలను స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కి వేల మైళ్ల దూరం ప్రయాణించి పెట్టుబడులు ప్రకటించేలా చేయడం! నిజంగా సర్కస్‌లా ఉంది. హైదరాబాద్‌లో చాయ్ తాగుతూ పూర్తి చేయాల్సిన ఒప్పందాలను.. స్విట్జర్లాండ్‌లో హాట్ చాక్లెట్‌తో పూర్తి చేయాల్సి వచ్చింది.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# కొత్తగూడెం క్లబ్లో మెంబర్షిప్ ఇవ్వాల్సిందే..!

## ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం డిమాండ్




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 23(తరంగాలు):** కేవలం పెద్ద వర్గానికే కాకుండా పేద మధ్యతరగతి వర్గానికి కూడా కొత్తగూడెం క్లబ్బులో మెంబర్షిప్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. మెంబర్షిప్ ఇచ్చే సందర్భంగా తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన నాయకులను కలుపుకోవాలని పేర్కొంది. ఎస్టీ నుంచి సాంబశివ నాయక్ ఎస్సీ నుంచి కోట శివశంకర్ బీసీ నుంచి అనుదీప్ మైనార్టీ నుంచి మహమ్మద్ జలాల్ పేర్లను పరిగణలోకి తీసుకొని మెంబర్షిప్ ఇవ్వాలని విద్యార్థి సంఘం విజ్ఞప్తి చేసింది. మెంబర్షిప్ ఇచ్చి శుక్రవారం జరిగే జనరల్ బాడీ మీటింగ్ లో పైన పేర్కొన్న వారిని పాల్గొనే విధంగా చూడాలని ఆర్డిఓ డిఎస్పికి సంఘం విజ్ఞప్తి చేసింది.

# షరతులు లేకుండా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

## -సిపిఎం పార్టీ డిమాండ్






**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 23(తరంగాలు):** షరతులు లేకుండా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. గురువారం లక్ష్మీదేవిపల్లి మండలం బావోజితండా తండా గ్రామ పంచాయతీలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో సిపిఎం పార్టీ మండల నాయకులు వాంకుడోత్ అమర్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలలోఇచ్చిన 6 గ్యారంటీలను తప్పకుండా అర్హులైన పేదలకు అర్హులైన ప్రజలకి అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలందరికీ చేరకుండా అనేక రకమైన ఆటంకాలు షరతులు విధిస్తూ సంక్షేమ పథకాలు అమలు బాధ్యతనుండి తప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తుందని చిత్తశుద్ధితో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల ప్రకారం ఎటువంటి షరతులు లేకుండా ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం అర్హులకు అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి వాగ్దానాలు అమలు అయ్యే వరకు పోరాటాలు సాగిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వాంకుడోత్ కోబల్ కమిటీ సభ్యులు తేజావతే వెంకన్న సురేష్ శ్రీను మంగీలాల్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఆన్లైన్ చేయాలి

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.....



**తరంగాలు/సంగెం** మండల కేంద్రంలోని తహసీల్దార్,ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా ,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా,రేషన్ కార్డులు పై వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ ఎంట్రీ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్లైన్ ఎంట్రీలు చేసి పెండింగ్ లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తనిఖీలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, తహసీల్దార్ రాజకుమార్ ,ఎంపీడీవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# విమానయాన బృందం పర్యటన శుభపరిణామం

-సానుకూల నివేదిక అందిస్తారని ఆశిస్తున్నా
-విమానాశ్రయం ఏర్పాటుకు గరీబీపేట ప్రాంతం అనుకూలం
-రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రేత్యేక ద్రుష్టి సారించాలి
-విమానాశ్రయం అధ్యయన బృందంతో భేటీ అయిన ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 23 (తరంగాలు):** కొత్తగూడెం ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేసేందుకు కావాల్సిన పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు పౌర విమానయాన ప్రతినిధులు కొత్తగూడెంలో పర్యటించడం శుభ పరిణామని బృందం పర్యటనతో విమానాశ్రయం ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైనట్లేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గరీబ్ పేట ప్రాంతాల్లో అధ్యయన బృందంతో గురువారం భేటీ అయిన కూనంనేని ఇక్కడి పరిస్థితులను విమానాశ్రయం ఏర్పాటు ఆవశ్యకతను బృందానికి వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ రామవరం-గరీబ్ పేట ప్రాంతంలో ఉన్న స్థలాన్ని బృందం పరిశీలించిందని సానుకూలమైన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందిస్తారని ఆశిస్తున్నానన్నారు. స్థల సేకరణపై ఎలాంటి వివాదాలు ఉండబోవని ఈ ప్రాంత ప్రజలు విమానాశ్రయం ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నారన్నారు. పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న కొత్తగూడెంకు విమానాశ్రయం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని సమీపంలోని రాష్ట్రాలకు కూడా కొత్తగూడెం విమానాశ్రయం అనుకూలంగా ఉంటుందని తెలిపారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం ప్రాంతమే కాకుండా భద్రాద్రి జిల్లా సమగ్రంగా అభివృద్ధి సాదిస్తుందని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చైర్పర్సన్ సీతాలక్ష్మి, కమిషనర్ శేషాంజన్ స్వామి, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, ధర్మరాజు, సత్యనారాయణాచారి, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, ఫహీమ్, పిడుగు శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, గుత్తుల శ్రీనివాస్ తదితరులు వున్నారు.

# ఇందిరమ్మ వార్డు సభ విజయవంతం





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 23(తరంగాలు):** కొత్తగూడెం మున్సిపాలిటీ 23వ వార్డు కూలీ లైన్లో గురువారం జరిగిన వార్డు సభ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఇందిరమ్మ కమిటీ చైర్మన్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ అర్హులైన పేదలందరికీ న్యాయం చేసే దిశగా ముందుకు పోతుందన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ రైతులకు బోనస్ రైతు భరోసా భూమిలేని కాయ కష్టం చేసేనిరుపేదలకు సంవత్సరానికి 12 వేలు అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి తెల రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం అందించడం జరుగుతుందన్నారు. త్వరలో ఉగాది తర్వాత అర్హులైన వితంతు వృద్ధాప్య వికలాంగ పెన్షన్లు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకదాని వెంట ఒకటి అమలు చేయటం జరుగుతుందని చెప్పారు. పేదల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం అను నిత్యం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మల్లు బట్టి విక్రమ మార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు స్థానిక శాసనసభ్యుల కూనంనేని సాంబశివరావు, అధికారులను అభినందించారు. ఇదిలా ఉండగా 23వ వార్డులో 259 మందికి ఇందిరమ్మ ఇంటి స్థలాలు, 104 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 15 మంది కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు, మరో 95 మంది కుటుంబ సభ్యులనురేషన్ కార్డుల్లో పేర్లు యాడింగ్ చేసి అర్హుల లిస్టులను గ్రామసభలో చదివి వినిపించి అర్హుల జాబితాను గ్రామసభ వద్ద గోడకు వార్డు ప్రజలకుసమాచారం నిమిత్తం అతికించడం జరిగింది. ఇంకా ఇందిరమ్మ ఇంటి స్థలాలు ఇండ్ల కోసం 90 దరఖాస్తులు రేషన్ కార్డుల కోసం 112 దరఖాస్తులను అధికారులు ప్రజల వద్ద నుండి స్వీకరించడం జరిగింది. ఈ వార్డు సభలో ఇందిరమ్మ కమిటీ చైర్మన్ వార్డు కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి, వార్డు ప్రత్యేక అధికారి రెవెన్యూ ఆర్ఐ అలీ, వార్డు ఆఫీసర్ జి.కృష్ణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కత్తెర రవీందర్, బత్తుల సురేష్, కాకటి సందీప్, మామిడిపల్లి బుచ్చి రాములు, బండి గోపి, త్రీ టౌన్ ఎస్ఐ మస్తాన్, వార్డ్ ఆర్పి మీరాబాయి, అంగన్వాడి టీచర్లు ప్రసన్న లక్ష్మి, గోగిరాధ, రజని, సుజాత, మున్సిపల్ రెవిన్యూ అధికారులు, సిబ్బంది వార్డు పెద్దలు, వార్డు ప్రజలు మహిళా సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నగరాలకు ధీటుగా కొత్తగూడెం పట్టణం అభివృద్ధి

-ఉద్యోగ ఉపాది ఆకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి
-ప్రజాసమస్యలను గుర్తించి పరిస్కారానికి కృషి చేస్తున్నాం
-విమానాశ్రయం నిర్మాణానికి తొలి అడుగుపడింది
-కార్పొరేషన్ ఏర్పాటుతో కొత్తగూడెం దశ మారాబోతోంది
-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
-మున్సిపాలిటీలో రూ.6.32కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన






**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 23 (తరంగాలు):** నగరాలు మహానగరాలకు ధీటుగా కొత్తగూడెం పట్టణాన్ని అభివృద్ధి చేసి మెరుగైన సౌకర్యాలతో కార్పొరేట్ స్థాయి ఆవాస ప్రాంతంగా తీర్చి సిద్ధేందుకు కృషి జరుగుతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 11వార్డుల్లో రూ.6.32కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతం గిరిజన పల్లెలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెంను సుందర పట్టణంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. విద్య వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితికి తావివ్వబోమన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని నూతన పరిశ్రమలు కార్పొరేట్సంస్థల ఏర్పాటుకు బాటలుపడతాయన్నారు. విమానాశ్రయం ఏర్పాటుకు తొలి అడుగుపడిందని అందుకు సంబందించిన పనుల వేగవంతం కోసం ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలనీ నాణ్యతతో నిర్మాణాలు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చైర్పర్సన్ సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, కమిషనర్ శేషాంజన్ స్వామి, డిఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, మోరే రూప, నీలావతి, మమతా, ఉమారాణి, శ్రీవల్లి, సత్యభామ, భండారి, వనజ, బోయిన విజయ్ కుమార్, ధర్మరాజు, సత్యనారాయణాచారి, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, పల్లపోతు సాయి, అబిద్, ఫహీమ్, పిడుగు శ్రీనివాస్, జె.గట్టయ్య, నేరెళ్ల రమేష్, ధనలక్ష్మి, గడ్డం ప్రభాకర్, గుత్తుల శ్రీనివాస్, రాకేష్, ఇర్ఫాన్, కె.కిశోరె, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక తరంగాలు RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలలో ఏరియా ముందంజ

**-110 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి**
**-సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యసాధన**
**-సంక్షేమానికి సదుపాయాలకు పెద్దపీట**
**-విలేకర్ల సమావేశంలో జీఎం శాలెం రాజు**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 23(తరంగాలు):** బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలలో సింగరేణి కొత్తగూడెం ఏరియా ఎప్పుడూ ముందంజలో ఉంటుందని ఏరియా జీఎం శాలెం రాజు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా కు 2024 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2025 జనవరి 22వ తేదీ వరకు 112.24 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని నిర్దేశించడం జరిగిందని అయితే ఇప్పటివరకు ఏరియాలో 110.19 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని వెలికి తీయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గురువారం ఏరియా జీఎం కార్యాలయంలోనీ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీఎం శాలెం రాజు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. పివికే 5 గనికి ఇప్పటివరకు 2.83 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిర్దేశించగా 1.22 లక్షల టన్నుల ఉత్పత్తిని వెలికి తీయడం జరిగిందన్నారు. అదేవిధంగా సత్తుపల్లి జేవిఆర్ ఓసి-2కి 89.50 లక్షలు టన్నుల బొగ్గు ఉత్పత్తి నిర్దేశించగా 85.96 లక్షల టన్నుల ఉత్పత్తిని వెలికితీయడం జరిగిందన్నారు.. అదేవిధంగా కిష్టారం ఓపెన్ కాస్ట్ కు 19.22 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిర్దేశించగా 23.01 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించామన్నారు. ఇంకా సాధించాల్సిన ఉత్పత్తి లక్ష్యాన్ని సమిష్టి కృషితో సాధించాలని ఈ సందర్భంగా కార్మికులు అధికారులు కార్మిక సంఘాల నాయకులకు పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ వ్యాప్తంగా అన్ని ఏరియాలకంటే కొత్తగూడెం ఏరియాకే అధిక ఉత్పత్తిని నిర్దేశించడం జరిగిందని ప్రతి సంవత్సరం సంస్థ నిర్దేశించిన లక్ష్యం కంటే అధిక ఉత్పత్తిని వెలికి తీసి కొత్తగూడెం ఏరియాను మొదటి స్థానంలో కార్మికులు నిలుపుతున్నారని అభినందించారు. ఈ ఉత్పత్తి లక్ష్యాన్ని సైతం సాధించి ఏరియాను మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ కార్మికుల సంక్షేమంతో పాటు కార్మిక కుటుంబాలకు ఏర్పాటు చేయాల్సిన మౌలిక సదుపాయాల ఏర్పాటుపై ఎప్పుడు ప్రత్యేక దృష్టిని పెడుతుందని కార్మికులు కార్మిక కుటుంబాలు కార్మిక వాడల అభివృద్దే తమ ధ్యేయం అన్నారు. ఏరియాలోని రుద్రంపూర్ తో పాటు రామవరం తదితర ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. రామవరంలోని కమ్యూనిటీ హాల్ ను అధునాతన హంగులతో రూపుదిద్దామన్నారు. కార్మికుల కోరిక మేరకు ఏసీ సౌకర్యాన్ని సైతం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రామవరంలోని చేమన్ అభివృద్ధితోపాటు రుద్రంపూర్ గ్రౌండ్ లో గడ్డిని వేస్తూ అందంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఎకో పార్కును గతంలో ప్రారంభించడం జరిగిందని ఇప్పుడు ప్రగతి వనాన్ని సైతం సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్ ఓ టు జీఎం జివి.కోటిరెడ్డి, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ టి.రమణరావు, ఏజీఎం (సివిల్), సిహెచ్. రామకృష్ణ, ఎజిఎం(ఫైనాన్స్) కే.లత, డీజీఎం (పర్సనల్) బి.శివకేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహన్, ఏరియా సెక్యూరిటీ అధికారి వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# హోప్ ఐలాండ్ (ఆశా ద్వీపం) లోనీ ప్రజలకు బట్టలు. విద్యార్థులకు మెటీరియల్ పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ..

**-హోప్ ఐలాండ్ ద్విపాన్ని పర్యటక ప్రాంతంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలి...**
**-బనిశెట్టి విజయ వెంకటేశ్..**
**-మన్యంలో మహా ఘనుడు ప్రోగ్రాం ద్వారా సేవా కార్యక్రమం**
**-పరిశుభ్రత విద్య అవగాహన కల్పించడం.**



**కేసముద్రం, జనవరి 23, (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలానికి చెందిన పి డి ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ జిల్లా ,సముద్రం మధ్యలో ఉన్న (ద్వీపం )హోప్ ఐలాండ్ నిరుపేద ప్రజలకు టీ షర్ట్స్ చీరలు బట్టలు ఈనెల 21వ తారీకు మంగళవారం పడవలో అక్కడికి చేరుకొని పంపిణీ చేసి ఒక దినమంతా వారి మధ్యలో గడుపుతూ వారి కష్ట నష్టాలలో వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్ విజయాలు తెలిపారు ఈ కార్యక్రమాన్ని మన్యంలో మహా ఘనుడు ప్రోగ్రాం ద్వారా,పెద్దాడ యోహాను, గారి అధ్యక్షతన జరిగిందని బనిశెట్టి వెంకటేష్ విజయ లు మాట్లాడుతూ, కాకినాడ ఓడరేవు షిఫ్ట్ యార్డ్ నుండి 15 కిలోమీటర్ల సముద్రం లోపట హోప్ ఐలాండ్ దీవి (ద్వీపం) ఉందని అక్కడ నిరుపేద ప్రజలు 70 నుండి 100 కుటుంబాల వరకు జీవిస్తున్నారని వారికి కనీస అవసరాలు లేకపోవడం చాలా బాధ కలిగించిందని వారు తెలిపారు కేవలం సముద్రపు చేపల మీద ఆధారపడి వారి జీవనం సాగిస్తూ తరతరాల నుండి అక్కడే బ్రతుకుతున్నారని వారు తెలిపారని చెప్పారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తప్పకుండా ఆ ద్వీపాన్ని పర్యాటక ప్రాంతంగా మార్చి అక్కడి ప్రజలకు జీవనోపాధి కల్పించాలని విద్య వైద్యం కరెంటు అందించాలని తెలుపుతూ విద్య పరిశుభ్రత గురించి వారిని అవగాహన కల్పించామని తెలుపుతూ దేవుని దయ ప్రజల దీవెనలు ఉంటే ప్రపంచ వ్యాప్తంగా మా ఈ సేవా కార్యక్రమం చేస్తామని మమ్మల్ని దీవించవలసిందిగా దేవుణ్ణి ప్రజలను కోరుతున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పెద్దడ యోహన్ గారు మాట్లాడు తూ మన్యంలో మహా ఘనుడు ప్రోగ్రాం అటవీ ప్రాంత ప్రజలను సామాజికంగా అభివృద్ధిలోకి తీసుకురావాలని చీకట్లో ఉన్న వారిని వెలుగులోకి నడిపించడమే మా దేయమని మాకు అందినంత సహాయం అందిస్తామని తెలుపుతూ బనిశెట్టి వెంకటేష్ విజయాలు సేవ కార్యక్రమాలు ప్రపంచమంత విస్తరించాలని వారు అన్నారు ,ఈ కార్యక్రమంలో బి సి ఓ జి సి అధ్యక్షులు పసునూరి జాకబ్, శామ్యూల్ కింగ్, అరవింద్ ,రాజు, బాల యేసు, బండి రాజు, ఇస్సాకు, సీమోను, రవి సార్ తిమోతి, రూబెన్, ప్రవీణ్, జోసెఫ్, మనోజ్ జాషువా దివ్య జాన్, దేబోరా, జయశ్రీ, శ్యామల, తదితరులు ఈ కార్యక్రమంలో దాదాపు 70 మంది వరకు పాల్గొన్నట్టు వారి తెలిపారు,

# గ్రామ సభలు ఎవర్ని మోసం చేయడానికి?

**-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 23(తరంగాలు):** గ్రామ సభలు ఎవర్ని మోసం చేయడానికి నిర్వహిస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం పార్టీ కార్యక్రమంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారెంటీలు అమలు చేస్తామని ఆచరణ సాధ్యం కాని హామీలు ప్రకటించి అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినా నేటికీ హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. మరల ఇప్పుడు గ్రామ సభలంటూ కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. ప్రభుత్వానికి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే ఉద్దేశం లేదని అర్థం అవుతుందన్నారు. గతంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ అంటూ ఇంటింటి సర్వే అంటూ కొన్ని రోజులు హడావుడి చేశారని చాలా ప్రాంతాల్లో ప్రజా పాలన దరఖాస్తులు పోయిన దాఖలాలు ఉన్నాయన్నారు. గ్రామ సభలో రాజకీయ నాయకుల హడావుడి తప్ప ప్రజలకు లబ్ది జరుగుతుందనే నమ్మకం ప్రజల్లో లేదని పేర్కొన్నారు. లబ్దిదారుల ఎంపికలో అవినీతి అక్రమాలకు చోటు లేకుండా ఉండాలంటే రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఇటీవల నిర్వహించిన ఇంటింటి సర్వే వివరాలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, తాటిపాముల హరికృష్ణ, పూనెం మురళి, తనుష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ నూతన కార్యవర్గానికి మంత్రి పొంగులేటి అభినందనలు



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 23(తరంగాలు)** ఖమ్మం : టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ నూతనంగా ఏర్పాటయిన సందర్భంగా గురువారం నూతన కార్యవర్గం తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా వారిని మంత్రి పొంగులేటి అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు ఈ ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచడానికి ఉద్యోగుల సహకారం అవసరం అని తెలిపారు.వారికి రావలసిన పెండింగ్ బకాయిలు త్వరలోనే ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు.సమస్యల పరిష్కారంలో తన వంతు సహకారం టీఎన్జీవోస్ యూనియన్ కి ఉంటుందని తెలిపారు.వారు త్వరలో ఏర్పాటు చేసే స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి తప్పకుండా హాజరై ఉద్యోగుల సమస్యలు తెలుసుకుంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు,కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్,ట్రెజరర్ వల్లపు వెంకన్న ,సహాధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్,జడ్.ఎస్.జైపాల్ విజయ్ కుమార్, గంగవరపు బాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్,కరణ్ సింగ్,వైస్ ప్రెసిడెంట్ విమెన్ లలితకుమారి,జాయింట్ సెక్రటరీ లు తాళ్లూరి శ్రీకాంత్,బూస చంద్ర శేఖర్,ఏలూరి హరికృష్ణ కోనార్,యాకూబ్ పాషా,జాయింట్ సెక్రటరీ విమెన్ శీలం రాధిక రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ,పబ్లిసిటీ సెక్రటరీ యర్రమల శ్రీనివాస్,నెల్లూరి విజయ ఖమ్మం నగర శాఖ కమిటీ అధ్యక్షులు రమణా యాదవ్,శంకర్,నెల్లూరి రవి,పవన్,ప్రవీణ్ ముఖిత్,మన్మదరావు, ఖమ్మం రూరల్ యూనిట్ అధ్యక్షులు సైదులు,కార్యదర్శి లింగమూర్తి,రఘునాధపాలెం యూనిట్ అధ్యక్షులు వీరయ్య,రుక్మారావు మన్మధరావు,రాజ్ కుమార్,భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లక్ష ఉత్తరాలు.



**నడికూడ 23 జనవరి తరంగాలు** ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు గురువారం నడికూడ మండలం కౌకొండా గ్రామంలో ధర్మ సమాజ్ పార్టీ తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, ల రాజ్యాధికార సాధన జేఏసీ ఆధ్వర్యంలో 3 డిమాండ్స్ అమలుపర్చాలని లెటర్స్ రాసి ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు చుక్క రత్నాకర్ మాట్లాడుతూ. భారతదేశ సమస్తాన్ని అదిశాసన రూపంలో నడిపించే సుప్రీం పవర్ భారత రాజ్యాంగం అందుకని ఈ ప్రభుత్వం ముందు మూడు డిమాండ్స్ పెట్టడం జరుగుతుంది 1) జనవరి 26 న గణతంత్ర దినోత్సవం రోజు జెండా ఆవిష్కరణ వద్ద భారత రాజ్యాంగం గ్రంధాన్ని ( ఫోటో ) పెట్టాలి. 2) రాజ్యాంగ రూపశిల్పి డా,,అంబేద్కర్ ఫోటో పెట్టాలి. జెండా ఆవిష్కరణ వద్ద రాజ్యాంగ పీఠిక నీ చదివించాలి. 3) తెలంగాణ లో అన్ని ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థల్లో విద్యార్థి రోజు చదివే ప్రతిజ్ఞ స్థానంలో భారత రాజ్యాంగ పీఠిక నీ ప్రతిరోజూ చదవాలని ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీఓ జారీ చేయాలని డిమాండ్స్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఉత్తరాల ఉద్యమం జరుగుతున్న సందర్భంగా కౌకొండ ప్రజలు కూడా లెటర్స్ రాసి, లక్ష ఉత్తరాల ఉద్యమంలో భాగస్వాములు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మేకల ప్రవీణ్, గ్రామ అధ్యక్షుడు చుక్క సూర్యం, గ్రామ కమిటీ నాయకులు, ఇనగాల దిలీప్, చుక్క జానీ, దొగ్గేల అర్జున్, ప్రశాంత్, విజయ్, పవన్ కళ్యాణ్ సునీల్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన పరకాల మున్సిపల్ చైర్ పర్సన్



**పరకాల 23 జనవరి తరంగాలు** గురువారం రోజున పరకాల మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు సాల్మన్ తల్లి కీ,, శే,, బొచ్చు కొమురమ్మ మున్సిపల్ సఫాయి సిబ్బంది రిటైర్డ్ గురువారం రోజున మరణించగా పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత ఈ కార్యక్రమంలో బొచ్చు శ్రీనివాస్, బొచ్చు బాబు, వేముల ఆంజనేయులు, రెండ్ల సంపత్, రవి తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

## జాబితా లో పేర్లు రాని వాళ్లు దరఖాస్తు చేసుకోవాలి.

-మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు.




**పరకాల 23 జనవరి తరంగాలు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల పై గురువారం రోజున పరకాల మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామ సభకు ముఖ్య అథిదిగా హాజరై మాట్లాడుతూ ఈనెల 16 నుండి అధికారులు ప్రజా పాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల ప్రకారం గ్రామాలలో విచారణ జరిపి అర్హుల జాబితా తయారు చేసి గ్రామ సభలో చదివి వినిపించిన మీదట పేర్లు రాని వారు దరఖాస్తు చేసుకోవడానికి ప్రత్యేక కౌంటర్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా కొరకు నాగారం లో 10 వెల్లంపల్లిలో 8 ఇందిరమ్మ ఇండ్ల కొరకు నాగారం లో 75 వెల్లంపల్లిలో 100 ఆత్మీయ భరోసా కొరకు నాగారంలో 40 వెల్లంపల్లి లో 30 ఆహార భద్రత కార్డుల కొరకు నాగారం లో 180 వెల్లంపల్లి లో 132 దరఖాస్తులు సమర్పించినట్టు యంపిడీఓ తెలిపారు. జిల్లా కలెక్టర్ సలహాలు సూచనలతో మండల పరిధిలోని 10 గ్రామ పంచాయతీ లలో గ్రామ సభలు ప్రశాంతంగా ముగిసినట్లు గ్రామ సభ తీర్మానం ప్రకారం వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు. తహసిల్దార్ ఏ.వీ.బాస్కర్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఆర్.ఐ లు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ ప్రజల పాల్గొన్నారు.

## గ్రామసభలలో పేరు లేని లబ్ధిదారుల గందరగోళం




**తరంగాలు/సంగెం**

మండలంలోని తీగరాజుపల్లి, ఎల్గుర్ రంగంపేట్, కుంటపల్లి గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభలు జరిగాయి. ఈ గ్రామ సభలలో అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలకు అప్లై చేసుకున్న లబ్ధిదారుల పేర్లు మాత్రమే చదివి వినిపించారు, అప్లై చేసుకోని వారు అప్లై చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. ఈ జాబితాలో పేర్లు లేనివారు అధికారులను నిలదీయడం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరూ మళ్లీ అప్లై చేసుకోవాలని అధికారులు చెప్పడంతో ఎన్నిసార్లు అప్లై చేసుకోవాలని మండిపడుతున్నారు ఈ పథకానికి ఎంతమంది అర్హులుగా ఉన్నారు అని క్లారిటీ ఇవ్వాలని అధికారులను నిలదీసి గందరగోళం చేయడం జరుగుతుంది . ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రాజ్ కుమార్, ఎస్సై నరేష్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు,గ్రామ కార్యదర్శి, ఏఈఓ, మండల నాయకులు నరహరి, అంజన్ రావు, నాగరాజ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

-తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్




**ఆలేరు ఆర్సీ, జనవరి 23(తరంగాలు):**

ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో గురువారం నాడు నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం ఒక వైపు అభీవృద్ధి మరో వైపు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూనే అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు ,ఆహార భద్రత కార్డులు, భూమి ఉన్న రైతులకు రైతు భరోసా, భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్మెన్ బండ్రు శోభారిణిల నేతృత్వంలో గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుక బాటుకు గురైన ఆలేరు నియోజకవర్గన్ని అభివృద్ధి పథం వైపు పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు,అధికారులు,లబ్ధి దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్పోర్ట్ తో భద్రాద్రి జిల్లా అభివృద్ధి







-ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి
-కొత్తగూడెంలో ఎయిర్పోర్ట్ స్థల పరిశీలన



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 23(తరంగాలు):**

కొత్తగూడెం నియోజకవర్గానికి విమానాశ్రయం అవసరమని గత పాలకులు నేటి పాలకులు కేంద్రానికి పలుమార్లు విన్నవించిన విషయం అందరికీ తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావులు ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, విమానాశ్రయ శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి పలుమార్లు వినతి పత్రాలు అందించడం జరిగింది. దీంతో ఎయిర్పోర్ట్ అథారిటీ బృందం కొత్తగూడెంలో పర్యటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు గురువారం కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రామవరం గరీబుపేట రుద్రంపూర్ తదితర ప్రాంతాల్లో ఏర్పోర్ట్ అథారిటీ బృందం విస్తృతంగా పర్యటించింది. ఈ పర్యటనలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ కొత్తగూడానికి ఎయిర్పోర్ట్ వస్తే ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. భద్రాద్రి జిల్లా గిరిజన జిల్లా కాబట్టి అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ జిల్లాలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని దీనిని దృష్టిలో పెట్టుకొని విమానాశ్రయం కావాలని కేంద్రాన్ని అడగడం జరిగిందన్నారు. విమానాశ్రయం ఏర్పాటుకు 900 పైగా ఎకరాల భూమి అవసరం ఉంటుందని పేర్కొన్నారు. ఈ భూమిని గుర్తించేందుకే ఎయిర్పోర్ట్ బృందం పర్యటించిందని తెలిపారు. పర్యటన వివరాలు బృందం కేంద్రానికి వివరిస్తుందని చెప్పారు. ఎయిర్పోర్టు పనులు కూడా సకాలంలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎయిర్ పోర్ట్ రాకతో కొత్తగూడెం నియోజకవర్గం రూపురేఖలు మారిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ చెందిన ప్రభుత్వ అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

-సభలలో చదివేవి తుది జాబితాలు కావు,ముసయిదా మాత్రమే..
-లబ్ధిదారులు ఆందోళనకు గురి కావద్దు
-కొత్త దరఖాస్తులు కూడా తీసుకుంటాము
-అర్హులకు సంక్షేమ పథకాలు అందించేదే మా ప్రభుత్వం
-అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందిస్తాము
-మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్.







**కేసముద్రం,జనవరి 23, (తరంగాలు)**

కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలో అధికారుల ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ల వంటి నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రజాపాలన గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని,అర్హులకు ఈ పథకాల కింద సహాయం అందించాలనేది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లలో కొత్త దరఖాస్తులు,అలాగే సర్వేలో సేకరించిన వివరాల మేరకు రూపొందించిన జాబితాలో గల అభ్యంతరాల దరఖాస్తులను అందించవచ్చని తెలిపారు.అదే విధంగా ఎంపిడిఓ కార్యాలయంలోనూ దరఖాస్తులను సమర్పించవచ్చని, ఆయా దరఖాస్తులను పరిశీలించి, అర్హులకు ప్రయోజనం చేకూరుస్తామని భరోసా కల్పించారు.ఇందిరమ్మ ఇళ్ల కోసం అధిక ప్రాధాన్యతనిస్తూ ఇల్లు నిర్మించుకునేందుకు గాను స్థలం ఉన్న వారిది ఒక జాబితాగా, స్థలం లేని వారిది రెండవ జాబితాగా ఈ సభల్లో ప్రదర్శించడం జరిగిందని, ఇందులోని వివరాలను సరిచూసుకోవాల్సిందిగా కోరారు. అలాగే లబ్దిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని,ఇది అర్హుల తుది జాబితా కాదని,కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని, అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలియజేయగలరని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దన్నసరి పిఎసిఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు,డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,మార్కెట్ డైరెక్టర్స్ ఎండీ అయూబ్ ఖాన్,కాకి విజయ, పిఎసిఎస్ డైరెక్టర్ తాళ్లపల్లి ఐలయ్య,గ్రామ కమిటీ అధ్యక్షుడు కాలే కట్టయ్య,వేముల శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి అశోక్, మిట్టగడుపుల యాకూబ్, గుండు గోపాల్, గొల్లపెల్లి మహేందర్,ఉప సర్పంచ్ వెంకన్న, కనుకుల రాంబాబు, మహిళా నాయకురాలు ప్రభురాణి, అధికారులు, వ్యవసాయ శాఖ అధికారి బానోత్ వెంకన్న, ఎంఈఓ కాలేరు యాదగిరి, గ్రామ కార్యదర్శి కొత్తూరు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక ప్రదర్శనల ఎంపికలు








**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 23(తరంగాలు):** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్ నందు ఈనెల 26న నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకలలో ప్రదర్శించే సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించే విధంగా ఉండేలా ఎంపిక చేసేందుకు గురువారం కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్ నందు ఎంపికలను నిర్వహించారు. ఈ ఎంపికలకు కొత్తగూడెం పట్టణంలోని గల వివిధ పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన విధ్యార్ధిని విధ్యార్ధులు ఎంతో ఉత్సాహంగా సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ ఎంపిక కార్యక్రమంలో డివైపిఎం కే.శివ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, సేవా కొ-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, స్కౌంట్స్ అండ్ గైడ్స్ వివిధ పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చాడ ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న
# ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య






**ఆలేరు ఆర్సీ, జనవరి 23(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చాడ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్,ఆర్డీవో కృష్ణ రెడ్డి , డిఆర్డిఓ నాగిరెడ్డి,సంబంధిత అధికారులు, చాడ గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు.మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు, అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు.అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, ఇస్తామన్నారు. గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి 12000 ఇవ్వబోతున్నాము. మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతోకట్టిస్తామన్నరు.ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలోఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు.ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయి. ఈ జనవరి 26 కు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం.ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం. గ్యాస్ సిలిండర్లు 500 కే ఇస్తున్నామన్నారు. ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి

**-యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జనవరి 27 న ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాబోయే లక్షడప్పులు వేల గొంతుల జిల్లా స్థాయి డప్పు ప్రదర్శనను జయప్రదం చేయండి**

**-ఫిబ్రవరి 7 న లక్ష డప్పులు వేల గొంతుల సభకు ప్రతి మాదిగ సంకకు డప్పేసుకొని తరలి రావాలి**

**-ఎమ్మార్పియస్ సీనియర్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**





**ఆలేరు ఆర్సీ, జనవరి 23(తరంగాలు):** ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 07న హైదరాబాద్ లో యస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలనీ డిమాండ్ తో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన విజయవంతం చేయాలని. ఈ నెల 27 యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సన్నాహాక ప్రదర్శన ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా జరుగబోతుందని ఈ ప్రదర్శన జయప్రదం కోసం గ్రామ గ్రామాన తరలి రావాలనే పిలుపుతో ఆత్మకూర్ (ఎం) మండలం పల్లెపహాడ్ గ్రామంలో ఎమ్మార్పిఎస్ - ఎంఎస్పీ ఆధ్వర్యంలో డప్పు ప్రదర్శన ప్రచారం నిర్వహించడం జరిగింది.లక్ష డప్పులు వేల గొంతులమండే మాదిగల గుండె చప్పుడు మహా సాంస్కృతిక ప్రదర్శనకు ప్రతి మాదిగ ఇంటికి తాళం పెట్టి ఇంటిలో అందరు సంకకు డప్పు వేసుకొని మాదిగల శక్తిని చూపెట్టాలి అని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మండల కో ఆర్డినేటర్ నాయకులు మందుల లింగ స్వామి మాదిగ,మండల కన్వీనర్ పందుల భిక్షపతి మాదిగ,సీనియర్ నాయకులు జీడీ ఎలెందర్ మాదిగ,గజ్జెల్లి శ్రీరాములు మాదిగ, గజ్జెల్లీ శంకర్ మాదిగ,గజ్జెల్లి పవన్ కుమార్ మాదిగ,గజ్జెల్లి మధు మాదిగ,గజ్జెల్లి మహేష్ మాదిగ,గజ్జెల్లి కిష్టయ్య మాదిగ,కుమార్ మాదిగ,గజ్జెల్లి చంద్రయ్య మాదిగ, యల్ యాదన్నా మాదిగ,మామిడి గోపాల్ మాదిగ,మల్లెపాక రాజు మాదిగ,పెద్ద కిష్టయ్య మాదిగ,ముత్యాలు మాదిగ,జి నగేష్ మాదిగ, గజ్జెల్లి పరమేష్ మాదిగ, గజ్జెల్లీ జానీ మాదిగ,గజ్జెల్లీ యాదగిరి మాదిగ,గజ్జెల్లీ స్వామి మాదిగ, చిన్న నర్సయ్య మాదిగ,గజ్జెల్లీ రాములు మాదిగ, గజ్జెల్లి ముత్తయ్య మాదిగ, నాగేంద్ర బాబు మాదిగ,నవీన్ మాదిగ, పందుల స్వామి మాదిగ,జీడీ యాదగిరి మాదిగ,గజ్జెల్లి చంద్రయ్య మాదిగ,జీడీ ముత్తయ్య మాదిగ, పందుల రవి మాదిగ,గజ్జెల్లి నర్సయ్య మాదిగ,పందుల జహంగీర్ మాదిగ,పందుల నర్సయ్య మాదిగ,మామిడి వినోద్ మాదిగ, గజ్జెల్లి హరిబాబు మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## రసభాసగా మారిన మోటకొండూర్ గ్రామసభ



**ఆలేరు ఆర్సీ, జనవరి 23(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో గురువారం రోజు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో అధికారులకు లబ్ధిదారులకు మధ్య చాలా తీవ్ర విమర్శలు జరిగాయి మరియు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది. అధికారులను నిలదీయడం మరియు అర్హత ఉన్నవాళ్లకి ఇయ్యకుండా అర్హత లేని వారికి ఇచ్చారని విమర్శించడం జరిగింది. ప్రజలు మరియు ఆడవాళ్లు తీవ్రంగా విమర్శించడం జరిగింది. ఇండ్లు లేని పేదవాళ్లు కన్నీళ్లు పెట్టుకోవడం జరిగింది. ఇప్పటికైనా అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని మండలంలోని అన్ని పార్టీల నాయకులు విజ్ఞప్తి చేశారు. పోలీసులకు బిఆర్ఎస్ నాయకులకు తీవ్రవాదం జరిగింది.

# వార్డు సభలో అర్హులైన అందరూ క్రియాశీలక పోషించాలి..



**పరకాల 23 జనవరి తరంగాలు** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాలుగు గ్యారంటీలను అమలు చేయడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తేదీ 21-01- 2025 నుండి 26-01-2025 చేపడుతున్న నాలుగు పథకాలు 1) తెల్ల రేషన్ కార్డు 2) ఇందిరమ్మ ఇండ్ల మంజూరు 3) రైతు భరోసా పథకం 4) ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా ఈ పథకాలకు గాను పరకాల పట్టణంలో అన్ని వార్డులలో వార్డు సభ నిర్వహించడం జరుగుతుది. అందులో భాగంగా 9, 10, 11, 21 వార్డు ప్రజలకు 24-01-2025 శుక్రవారం రోజున మాదారం ఎం పీ పీ ఎస్ పాఠశాల యందు ఉదయం 10 గంటలకు వార్డు సభ నిర్వహించడం జరుగుతుంది. కావున పైన తెలుపబడిన నాలుగు పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ వార్డు సభలో పాల్గొని దరఖాస్తులు ఇవ్వగలరు.


## శారి ఫంక్షన్ వేడుకకు హాజరైన మా అధ్యక్షులు బొడ్డుపెల్లి ఉపేంద్రం



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 23, (తరంగాలు)** ఈరోజు ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో మాజీ జాతీయ,ఖో.. ఖో క్రీడాకారుడు, కానిస్టేబుల్ పోలేపాంగు కళ్యాణి & రాధాకృష్ణ దంపతుల కూతురు చి" ధృవిత నూతన వస్త్రాలంకరణ వేడుకలు పాల్గొని చిన్నారి కి పట్టు వస్త్రాలు బహుకరించి ఆశీర్వదించిన మా అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, ఎకనామిక్స్ లెక్చరర్ బొడ్డుపల్లి శ్రీనివాస్, ఏ బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్, ఎల్ఐసి ఏజెంట్ రాజేందర్ తదితరులులి.

# ప్రజలను రెచ్చగొడుతున్న టిఆర్ఎస్ నాయకుల్లారా ఆలోచించండి

**మండల కాంగ్రెసు పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య గౌడ్**



**ఆలేరు ఆర్సీ, జనవరి 23(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో సజావుగా సాగుతున్న గ్రామసభలను కావాలనే రెచ్చగొట్టి ప్రజాపాలనను ఓర్వ లేక అధికారులను టిఆర్ఎస్ నాయకులు ఇబ్బంది పెడుతున్నారు. గ్రామసభలలో ప్రజలందరూ దరఖాస్తులు చేసుకుంటుంటే అధికారులు వాళ్లకు కావాల్సిన వివరాలు చెప్తున్నారు. కానీ కొంతమంది ఓర్వలేక గ్రామ సభల్లో గందరగోళం సృష్టిస్తున్నారు .గత పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని టిఆర్ఎస్ నాయకులు ఏ ముఖం పెట్టుకొని మాట్లాడుతున్నారు. కొంతమంది మాజీ ఎమ్మెల్యేలు బహిరంగంగానే గ్రామ సభల్లో నిలదీయండి అని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు.ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందే విధంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కృషితో అందరికీ న్యాయం జరుగుతుంది అని ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య గౌడ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

**ఆలేరు ఆర్సీ, జనవరి 23(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గురువారం రోజు పరక్రమదివస్ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా జయంతిని నిర్వహించిన ఆత్మకూరు(ఎం) మండల బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్.అనంతరం బిజెపి మండల అధ్యక్షులు కాశీనాథ్ మాట్లాడుతూ దేశ స్వతంత్ర పోరాట యోధుడు మరణమే లేని వీరుడు ఆనాటి స్వతంత్ర ఉద్యమంలో యువకులని మీ రక్తం నాకు ఇవ్వండి నేను స్వతంత్రం తెచ్చి ఇస్తాను అన్నారు. స్వతంత్ర ఉద్యమంలో ఉవ్వెత్తున లేచిన అగ్ని కణం అణువణువునా దేశభక్తిని నింపుకొని స్వేచ్ఛ వాయులకు చెలరేగిన చైతన్య పవనం! ఆజాద్ హిందూ ఫౌజ్ ను స్థాపించి! ఆంగ్లేయుల గుండెల్లో ఫిరంగులై పేలిన విప్లవ వీర కిశోరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నమస్సు మాంజలి ఘటించిన బిజెపి నాయకులు.

# తెలంగాణా బడ్జెట్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియేషన్ ఆవిర్భావం కానుంది



**ఆలేరు ఆర్సీ, జనవరి 23(తరంగాలు):**
తెలంగాణ రాష్ట్రంలో బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ శుక్రవారం రోజున ఉదయం 11-00గంటలకు ఆవిర్భావం కానుందని దానికి సంబంధించిన వివరాలను విజ్ఞాన్ స్కూల్స్ చైర్మన్ డా.పగిడాల జలంధర్ రెడ్డి తెలిపారు. హైదరాబాదులోని తుర్కయంజాల్ శుభం కన్వెన్షన్ హాల్లో రేపటి రోజున తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు బడ్జెట్ స్కూల్స్ 25 జిల్లాల పాఠశాలల ప్రతినిధులు హాజరై, మరో కొత్త అసోసియేషన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ సంఘం ఆవిర్భావానికి ముఖ్యఅతిథిగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య , కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి , కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి , ఏఐసిసి కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి, టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ సంఘం ఆవిర్భావం తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి,తల్లిదండ్రులకు, అందుబాటులో ఫీజులను ఉంచడానికి ,బడ్జెట్ పాఠశాల సంఘం హామీ ఇస్తుందని తెలిపారు. అలాగే బంగారు తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యార్థులను కంకణ బద్ధులను చేసి, తెలంగాణ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు.ఈ సంఘం ఆవిర్భావానికి శుక్రవారం రోజు ప్రతి జిల్లాలోని పాఠశాల వ్యవస్థాపకులు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.గురువారం నుంచి నుండి ట్రస్మా సంఘానికి తనకు ఎలాంటి సంబంధం లేదని డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి తెలిపారు.

## ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తో ఎమ్మెల్యే మురళి నాయక్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు



**మహబూబాబాద్ బ్యూరో, జనవరి 23, ( తరంగాలు)**
గురువారం ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తో ఎస్సారెస్పీ & డీపీఎం-48 వాటర్ సప్లై గురించి రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే డా.మురళీ నాయక్,మాట్లాడుతూ నియోజకవర్గ రైతులు,ప్రజలు నీరు లేక పొలాలు అన్ని ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటర్ సప్లై సరిగా జరగడం లేదని అధికారులను హెచ్చరించడం జరిగింది. రాబోయేది వేసవి కాలమని తగు జాగ్రత్తలు తీసుకుంటూ,రైతులకు ఎలాంటి సమస్యలు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు..రైతులకు ఇలాంటి ఇబ్బందులు కాలగకుండా వారికీ సమస్య అని సంప్రదిస్తే తక్షణమే స్పందించాలని అన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలు చిరస్మరణీయం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో/జనవరి 23(తరంగాలు):**
భరత జాతి గర్వించదగిన వ్యక్తిగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలు చిరస్మరణీయమని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎం.జ్యోతిరాణి అన్నారు. గురువారం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశ స్వతంత్రం కోసం చేసిన పోరాటాన్ని త్యాగాన్ని విద్యార్థులకు హెచ్ఎం ఎం.జ్యోతిరాణి సవివరంగా విశదీకరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ టీచర్ జర్పుల పద్మ, ఐఈఆర్ పీ టీచర్ నీరజ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-తిమ్మాపూరం గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి రాజారామ్**



**ఆలేరు ఆర్సీ, జనవరి 23(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపూరం గ్రామంలో గురువారం రోజు నిర్వహించిన గ్రామ సభలో ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు గ్రామ ప్రత్యేక అధికారి ఇరిగేషన్ డిఈఈ సునీల్ ప్రసాద్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా నిర్వహించు గ్రామసభలలో మూడవ రోజు గురువారం మండల ప్రత్యేక అధికారి ఎం రాజారామ్ తిమ్మాపూరం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొన్నారు. గ్రామసభ తీరు దరఖాస్తు ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి,గ్రామ ప్రత్యేక అధికారి, గ్రామ పంచాయతీ సెక్రటరీ నాలుగు సంక్షేమ పథకాల అర్హుల జాబితాను సభకు చదివి వినిపించారు. అర్హుల జాబితాలో వచ్చిన అభ్యంతరాలను స్వీకరించారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి ఎం రాజారామ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధికి దోహదపడతాయి అన్నారు. ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఈ గ్రామ సభలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అర్హులకు జాబితాలో పేరు రానివారు ఆందోళన చేయాల్సిన అవసరం లేదని గ్రామ సభలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. గ్రామ సభల నిర్వహణ అర్హులను అనర్హులను గుర్తించడానికి అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడానికి అని ఆయన తెలిపారు. దరఖాస్తుదారులు గ్రామ సభలలో కానీ ప్రజా పాలన సేవా కేంద్రాలలో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎం రాజారామ్, గ్రామ ప్రత్యేక అధికారి ఇరిగేషన్ డిఈఈ సునీల్ ప్రసాద్,ఇంచార్జీ ఎంపిఓ క్లస్టర్ అధికారి ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డి,ఐకెపి ఎపిఎం పక్కీరయ్య , ఏఈఓ సిహెచ్ మనీషా, ఐకెపి సిసి లోడి భాస్కర్ గౌడ్, ఉపాధి హామీ టీఏ దంతూరి శ్రీశైలం, ఎంపిడిఓ ఆఫీసు జూనియర్ అసిస్టెంట్ ప్రదీప్ గౌడ్, కంప్యూటర్ ఆపరేటర్ చాతరాశి నరేష్, పంచాయతీ కార్యదర్శులు ఛిప్పలపెల్లి జనరంజన్, మేడి స్వామి,రాజు,అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి, గ్రామ సమాఖ్య విఓఎ నోముల సరిత, ఉపాధి హామీ ఏఫ్ఏ నోముల రవిందర్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గూడు లేని నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.






**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**తరంగాలు న్యూస్ జనవరి 23 చెన్నారావుపేట**
గురువారంచెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై అప్లికేషన్లు స్వీకరించిన నర్సంపేట గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుంది రైతు భరోసా పథకం ద్వారా 12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుంది ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల మాదిరి జనవరి 26న మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయి ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు..అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి అని అన్నారు.ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం.గ్యాస్ సిలిండర్లు 500లకే ఇస్తున్నామన్నారు.ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ గార్ల ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# భూగర్భ జలాల నాణ్యతపై పల్లె ప్రజల్లో అవగాహన.





**మహబూబాబాద్ బ్యూరో, జనవరి 23,( తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని కొత్తపేట గ్రామంలో భూగర్భ జలాల నాణ్యతపై జిల్లా భూగర్భ జలశాఖ అధికారి వేముల సురేష్ అధ్యక్షతన నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ ( ఎన్ హెచ్ పి)లో భాగంగా షేర్ సేవా సంస్థ అధ్వర్యంలో పల్లెల్లో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా భూగర్భ జలశాఖ అధికారి వేముల సురేష్ నీటి నాణ్యతపై వివరించి సంచార నీటి నాణ్యత ప్రయోగశాల వాహనం రాష్ట్రంలో పిజోమీటర్స్ లేని గ్రామాలను ఎంపిక చేసి అక్కడ నీటి నాణ్యతను పరీక్షించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ పొలాల్లోనే నీటి నమూనాలు సేకరించి అక్కడే పరీక్షలు నిర్వహించారు. ఈ సంచార ప్రయోగశాల వాహనం ద్వారా జిల్లాలో 25-30 నీటి నమూనా శాంపిల్లు సేకరించినట్లు వివరించారు. భూగర్భజలాలలోని,లవణాలు,ఫ్లోరైడ్, నైట్రేట్,ఫిహెచ్, సల్ఫేర్ఎంత మోతాదులో ఉన్నాయి అనే విషయాలని అక్కడికక్కడే సేకరించి వ్యవసాయానికి ఉపయోగకరంగా ఉన్నాయా లేవా అనే విషయాన్నీ అక్కడే రైతులకు వివరించారు. లోపాలు ఉన్న నీటికి సలహాలు అందించారు.అధిక ఎరువుల వాడకం వల్ల నష్టాలు,పంట మార్పిడి లాభాలు, వర్షపు నీటి సంరక్షణ పద్దతులు,ఇంకుడు గుంతల వల్ల లాభాలు,వర్షపు నీటికి ఒడిసి పట్టడం, భూగర్భ జలాల వినియోగంపై వివరించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస రావు,అసిస్టెంట్ జియో ఫిసిస్ట్ శ్రీనివాస్, అసిస్టెంట్ హైడ్రో జియాలజిస్ట్ స్నేహ, పంచాయతీ కార్యదర్శి,ఇర్ప రాజేష్ మరియు షేర్ సేవా సంస్థ ప్రతినిధి వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమైన క్రీడోత్సవాలు.







**-పిల్లల శారీరక వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయి: హెచ్ఎం జయ**

**తరంగాలు న్యూస్ జనవరి 23 చెన్నారావుపేట** రిపబ్లిక్ డే ను పురస్కరించుకుని చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడోత్సవాలను పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ ప్రారంభించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న నేతృత్వంలో క్రికెట్, కబడ్డీ ,కోకో , రన్నింగ్, క్యారమ్స్ ,చెస్, రంగోలి, లంగడి, షాట్ పుట్, షటిల్ బ్యాడ్మింటన్, లాంగ్ జంప్, స్కిప్పింగ్ తదితర క్రీడలను నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడలను ప్రారంభించి హెచ్ఎం జయ మాట్లాడుతూ విద్యార్థుల శారీరక వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. చదువుతోపాటు ప్రతిరోజు ఒక గంట పాటు ఆటలు, వ్యాయామానికి కేటాయించాలన్నారు. ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో ప్రతి తరగతికి రోజుకొక పీరియడ్ ఆటలు,వ్యాయామం, ఆరోగ్య విద్య కొరకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు శశిధర్, సంతోష్ కుమార్, బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి,ఎల్ మొగిలి, గజవెల్లి సుందర్,కె. మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ ఇందిర వివిధ క్రీడలకు ఇన్చార్జిగా వ్యవహరించారు.

# చెడు వ్యసనాలకు లోనవ్వొద్దు

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీదేవి**



**మహేశ్వరం నియోజకవర్గం జనవరి 23 తరంగాలు:** విద్యా ర్థులు డ్రగ్స్ ఉచ్చులో చిక్కుకుంటే జీవితం అంధ కారంగా మారుతుందని సీనియర్ సివిల్ జడ్జి, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పొన్న శ్రీదేవి అన్నారు. ఇబ్రహీం పట్నం సమీపంలోని నోముల గ్రామంలోని మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్లో గురువారం బాలలకు న్యాయ సేవలపై జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాల్సిన విద్యా ర్థులు చెడు వ్యసనాల కారణంగా జీవితాలను నాశనం చేసుకోవడం దురదృష్టకరమన్నారు. విద్యార్థుల జీవితాలను డ్రగ్స్ చిదిమేస్తున్న దని విచారం వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన కేసుల్లో ఇరుక్కుంటే విద్యార్థులు జైలు గోడల మధ్య జీవితాన్ని గడపాల్సి వస్తుందని హెచ్చరించారు. ర్యాగింగ్కు పాల్పడితే కళాశాల బహిష్కరణతో పాటు రెండేండ్ల జైలుశి క్షతో పాటు రూ.10 వేల జరిమానా కూడా విధిస్తారని తెలిపారు, అనంతరం లీగల్ సర్వీసెస్ క్లినిక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిహెచ్ రవి, ప్రిన్సిపల్ కిరణ్, వైస్ ప్రిన్సిపాల్ భరత్, పారా లీగల్ వాలంటీర్లు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు. ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి...

**-6 గ్యారంటీలు అమలు చేయాలని ఎంఎంఎస్ డిమాండ్.**




**భద్రాచలం: జనవరి 23 తరంగాలు:** స్థానిక శిల్ప నగర్ కాలనీ భద్రాచలం నందు మహాజన మహిళా సమైక్య, మాదిగ మహిళ సమైఖ్య ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, మాదిగ మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు గద్దల కృష్ణవేణి మాదిగలు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో మా కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన 100 రోజుల్లోనే సంక్షేమ పథకాలు 6 గ్యారెంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన విధంగానే పేద ప్రజలను దరఖాస్తుల స్వీకరణ పేరుతో మభ్యపెడుతూ కాలం ఎల్లగుచ్చుతున్నారని, గత ప్రభుత్వంలోను ప్రస్తుత ప్రభుత్వంలోను పేద ప్రజలు దరఖాస్తులు అనేక సందర్భాల్లో ప్రభుత్వ అధికారులకు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పేద ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీ తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గ్రామ సభలు సర్వేల పేరుతో పేద ప్రజలకు ఆర్థిక నష్టం కలిగిస్తుందని అన్నారు.భద్రాచలం పట్టణంలోని వివిధ కాలనీలు, వార్డుల నుండి దరఖాస్తు పెట్టిన అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల అమలు కోసం ప్రజా పోరాటం చేస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాదిగ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి కొప్పుల నాగమణి మాదిగ, మహాజన మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు కొచ్చర్ల కుమారి మాదిగ, పట్టణ నాయకులు మరియమ్మ,ఉష, మేరీ, రాణి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**ఎటపాక: జనవరి 23 తరంగాలు:** మండల పరిధిలోని స్థానిక ఎటపాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఆరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీను అద్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా కేక్ కటింగ్లు ఏర్పాటు చేశారు. సరోజినీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు , పండ్లు బ్రెడ్లు అందజేశారు.ఇతర పలు సేవా క్యాక్రమాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా మువ్వా శ్రీను మాట్లాడుతూ... వైకాపా ప్రభుత్వ అరాచకాలను , అక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ప్రజలకు మరింత చేరువయ్యారు అని అన్నారు. అయన ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, గోడేటి రవి కుమార్,మువ్వా రాము , అనుగోడు మొరలి, పెద్దినేని వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రమేష్, ఓకె ముత్తయ్య, ప్రవీణ్, గొసుల వీర్రాజు, శేఖర్, చలపతి, ఆర్ ముత్యాలు, పసుపులేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలు గందరగోళం

**-పోలీసుల ప్రహారాలో దాసరిపల్లె పల్లె గ్రామసభ**

**-ఆరు గ్యారెంటీలుఎవంటూ ప్రజల ప్రశ్నల వర్షం**



**నర్సంపేట జనవరి 23 తరంగాలు:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలు నర్సంపేట నియోజకవర్గం లో అట్టర్ ఫ్లాప్ గా మారాయి గ్రామ సభలు అంటే గ్రామంలో ఉండే ప్రతి వ్యక్తి వచ్చి తమ యొక్క సమస్యను ప్రభుత్వానికి నివేదించే ఒక ఆదర్శవంతమైన సభ కానీ అలాంటి సభలో అధికారులు గ్రామం నుండి ప్రజలు స్వచ్ఛందంగా రావాల్సి ఉంటుంది కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టిన ఈ గ్రామ సభలలో ముఖ్యంగా నర్సంపేట నియోజకవర్గం లో పోలీసులదే పై చెయ్ అన్న విధంగా జరిగింది. ప్రభుత్వం ఇస్తానన్న గ్యారెంటీలు సంక్షేమ పథకాల విషయాలపై గ్రామసభలో సుదీర్ఘ చర్చ జరిగి వాటిపై ఎవరైనా అర్హులు ఉన్నచో వారికి 6 గ్యారంటీలు సంక్షేమ పథకాలు రావాల్సి ఉంటది కానీ రైతు భరోసా రైతు కూలీల విషయం పింఛన్లు మరియు అన్ని సంక్షేమ పథకాల పైన జరిగిన గ్రామసభలో అన్ని పథకాలపై రసభాస జరుగుతుంది నర్సంపేట మండలం దాసరి పల్లె గ్రామానికి చెందిన గ్రామసభ గురువారం అధికారుల సమక్షంలో జరగాల్సిన గ్రామసభ అధికారుల కంటే ముందు ఆ గ్రామంలో పోలీసులే ముందు కనువిందు చేశారు. వీరిని చూసి గ్రామ ప్రజలు అవాక్కయ్యారు. గ్రామసభ నిర్వహిస్తుండగా రైతు భరోసా రైతు కూలీలు మరియు ఇతర పథకాలపై ప్రశ్నించిన గ్రామ ప్రజలకు అధికారులు సమాధానం చెప్పలేకపోయారు. కుంట భూమిలేని నిరుపేదలకు ఇస్తానన్న రైతు కూలీ విషయం అవాస పాలయింది మాకు భూమి లేదు మాకు ఎందుకు రాలే రైతు కూలీ పథకం అని ప్రశ్నించిన ప్రజలను అధికారులు ఏమీ చేయలేక మీరు మళ్ళీ దరఖాస్తు చేసుకోండి మీకు ఇప్పిస్తామని సర్ది చెప్పారు. గ్రామ ప్రజలు అధికారులను కొన్ని ప్రశ్నలు అడుగుతుండగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పెత్తనం చెలాయిస్తూ దాడి చేసే ప్రయత్నం చేశారు దీంతో గ్రామసభ అంతా రసాభాసగా మారింది. గ్రామ ప్రజలు మీకేం అవసరం మేము అధికారులను అడుగుతున్నాం అని సమాధానం చెబుతూ ఉండగా మీరు అధికారులను అడగవద్దు మేమే సంక్షేమ పథకాలకు ఎవరికీ రావాలో మేమే లిస్టు తయారు చేస్తాం అని కాంగ్రెస్ నాయకులు బదులిస్తూ వారిని దాడి చేసే ప్రయత్నం చేశారు. గ్రామ సభ అంటే గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు వచ్చి వారి సమస్యలు చెప్పుకొని తీర్చుకునే విధంగా ఉండాలే కానీ కాంగ్రెస్ నాయకుల పెత్తనం ఏంటి అంటూ గ్రామ సభలో నిలదీశారు అంతేకాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు మెమోరాండం ఇచ్చారు.

# ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న సిద్ధం రాము







**వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి 23,(తరంగాలు)** గురువారం రోజు కొండ దంపతుల ఆదేశాల మేరకు 39 వ డివిజన్ ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సిద్ధం రాము,కొండపలుకుల నాగరాజు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఎవరో చేసిన తప్పుకు మమ్మల్ని బాధ్యులు చేయొద్దు

-సమాజంలో అందరూ సమానులే అందులో మేము ఒక భాగమే
-మా జీవనోపాధి కోసమే భిక్షాటన చేస్తున్నాం
-ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం లేదు
-పోలీసుల వేధింపులు సరైంది కాదు
-ఖమ్మం జిల్లా ట్రాన్స్ జెండర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు దోమల మేరీ




**ఖమ్మం జిల్లా/బ్యూరో జనవరి 23(తరంగాలు) :** ఎవరో చేసిన తప్పుకు మమ్మల్ని బాధ్యులు చెయ్యొద్దని, సమాజంలో అందరితోపాటు మేము కూడా ఒక భాగమేనని,ట్రాన్స్ జెండర్స్ అయినంత మాత్రాన చులకనగా,అవమానకరంగా బాధించడం సరైనది కాదని,కొందరు పోలీసు అధికారులు తమను నేరస్తులుగా ముద్ర వేసి ప్రతి అంశానికి వేధించడం మానుకోవాలని ఖమ్మం జిల్లా ట్రాన్స్ జెండర్స్ జిల్లా అధ్యక్షురాలు దోమల మేరి ఆవేదన వ్యక్తం చేశారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దోమల మేరీ మాట్లాడుతూ.. మా జీవనోపాధి కోసం భిక్షాటన చేసుకుంటూ జీవించే వ్యక్తులమే తప్ప దొంగతనాలకు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి ప్రోత్సహించే వ్యక్తులము కాదని,ఎక్కడ ఏ తప్పు జరిగిన దానికి మమ్మల్ని బాధ్యులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎందుకంటే సమాజంలో మేము తేలికగా,చులకనగా కనిపించే వ్యక్తులుగా ఉన్నామని ప్రతి అంశానికి మమ్మల్ని బాధ్యుల్ని చేయటం మంచిది కాదని అన్నారు.ఎలాగో కుటుంబాలకు సమాజానికి దూరమై బ్రతుకుతున్నాం. ఇప్పుడే సమాజంలో మేము గుర్తించబడుతున్నాం మా జీవితాలను చీకట్లోకి నెట్టకుండా కాపాడాలని విలేకరుల సమావేశంలో వేడుకున్నారు.ఎక్కడ ఏదైనా సంఘటన జరిగిన దానికి హిజ్రాలను బాధ్యులుగా చూస్తున్నారని,వాయిస్ తేడాగా ఉందని భావించి దానికి ట్రాన్స్ జెండర్స్ పై నేరాన్ని మోపడం ఎంతవరకు సమంజసమని,నేరస్తులను గుర్తించే బాధ్యత పోలీసు యంత్రాంగం పై ఉందని,అనేక కేసులలో మేమే నేరస్తులను గుర్తించి పోలీసులకు అప్పగించిన సంఘటనలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు.ఫంక్షన్లో ఉండగా ఓ పోలీస్ అధికారి తన పట్ల ఆ మర్యాదగా ప్రవర్తించారని,ఫంక్షన్ జరుగుతుండగా అందరి సమక్షంలో ఓ పోలీస్ అధికారి ప్రవర్తించిన తీరు సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.సమాజంలో మేము కూడా ఒక భాగమేనని మమ్మల్ని గుర్తించి గౌరవించాలని ప్రాధేయపడ్డారు.ఈ విలేకర్ల సమావేశంలో ట్రాన్స్ జెండర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ సోనీ,ఈసీ నెంబర్స్ ఆర్ మాధురి,రూప,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన ఎంపీ రఘురాం రెడ్డి కృషి

-కొత్తగూడెంలో విమానాశ్రయానికి ఓకే
-సానుకూలంగా స్పందించిన ఎయిర్ పోర్ట్ ప్రత్యేక నిపుణుల బృందం




**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 23(తరంగాలు)** కొత్తగూడెం: పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు చేయాలని.. తొలి నుంచీ ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి.. విశేష కృషి చేయగా అది సాకారం కాబోతోంది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ ) ఉన్నతాధికారుల ప్రత్యేక పర్యవేక్షణ బృందం సర్వే అనంతరం.. ఇక్కడ విమానాశ్రయం ఏర్పాటుకు అంతా అనుకూలంగా ఉందని ప్రకటించారు. ఎంపీ విశేష కృషి గతేడాది జూలైలోనే లోక్ సభ లో 377 నిబంధన కింద ఈ అంశాన్ని లేవనెత్తారు.దీనికి కేంద్ర విమానయాన శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ.. సానుకూలంగా లిఖితపూర్వక సమాధానమిచ్చారు.ఆ తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఎంపీల బృందంతో కేంద్ర మంత్రిని కలిశారు.ఇక్కడ సర్వే జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.36 లక్షలు కేటాయింపజేశారు.ఏఏఐ అధికారులు,కలెక్టర్ తో కలిసి భూములు పరిశీలించిన ఎంపీ విమానాశ్రయం ఏర్పాటు కోసం కేటాయించనున్న సుజాతనగర్, చుంచుపల్లి,కొత్తగూడెం మండలాల్లోని భూములను ఖమ్మం ఎంపీ రామసహాయ రఘురాంరెడ్డి..కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఏఏఐ ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు.950 ఎకరాల భూమి అందుబాటులో ఉందని,ఎలాంటి అభ్యంతరాలు లేకుండా పూర్తి సహకారం అందిస్తామని ఎంపీ సూచించారు. ప్రగతిశీల,పారిశ్రామిక అభివృద్ధికి మేలు చేసే ప్రాజెక్టుగా నిలిచి,ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని అన్నారు. కలెక్టరేట్ లో సమీక్ష పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సర్వే అనంతరం.. కొత్తగూడెంలోని కలెక్టరేట్ లో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి,కలెక్టర్ జితేష్ వి పాటి ల్,స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజెంటేషన్ ద్వారా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యాటక ప్రాంతాల గురించి వివరించారు. సింగరేణి, కేటీపీఎస్, స్పాంజ్ ఐరన్,హెవీ వాటర్ ప్లాంట్.. తదితర ప్రతిష్టాత్మక కేంద్ర ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు ఉన్నాయని, దక్షిణ అయోధ్య భద్రాచలం పుణ్యక్షేత్రానికి వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని వివరించారు.ఇక్కడి సానుకూల అంశాలను ఎంపీ రఘురాం రెడ్డి కూడా ప్రత్యేకంగా గుర్తు చేశారు. ఢిల్లీ నుంచి తుది నివేదిక ఇస్తాం కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు.. ఇక్కడి భౌగోళిక పరిస్థితి పూర్తి అనుకూలంగా ఉందని ఎయిర్ పోర్ట్ అథారిటీ ప్రత్యేక సర్వే పర్యవేక్షణ బృందం ప్రకటించింది. గత పది సంవత్సరాల వాతావరణ పరిస్థితులను క్రోడీకరిస్థామన్నారు. ఏ ఏ ఐ ఉన్నతాధికారులు, సాంకేతిక నిపుణులు, తెలంగాణ ఏవియేషన్ కార్పొరేషన్ అధికారులు, ఇక్కడ తాము నిర్వహించిన సర్వే పూర్తి వివరాలను ఢిల్లీ లో కేంద్ర ప్రభుత్వానికి అందజేసి..వీలైనంత త్వరలో విమానాశ్రయ పనులకు శ్రీకారం చుట్టేలా.. తుది నివేదిక విడుదల చేస్తామని ఎంపీ,కలెక్టర్ కు వివరించారు.అనంతరం ఈ బృందాన్ని ఎంపీ,కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో.. జిల్లా ఉన్నతాధికారులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ఆళ్ల మురళి,యువజన నేత చీకోటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రైతు భరోసా పథకాలు

-ఎమ్మెల్యే బిఎల్ఆర్




**తరంగాలు/అడవిదేవులపల్లి** తెలంగాణ ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మ భరోసా,పథకాల కార్యక్రమంపై తేది:21-01-2025 నుండి 24-01-2025 వరకు గ్రామ పంచాయతీ లలో గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరుగుతుంది ఇందులో బాగంగా తేది:23-01-25 నాడు అడవిదేవులపల్లి గ్రామ పంచాయతీ లో జరిగిన సమావేశంలో గౌరవ మిర్యాలగూడ శాసనసభ్యులు శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి గారు హజరై ఇట్టి కార్యక్రమంపై మాట్లాడుతూ ఇది నిరంతర పక్రియ ఎవరు ఇబ్బందులు పడకుండా దరఖాస్తులు ఇవ్వ వచ్చునని తెలియజేసినారు కార్యక్రమంలో ముఖ్యఅతిథి డిసిసి శంకర్ నాయక్ గారు మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ గారు తహసిల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ శ్యామ్ పంచాయతీ కార్యదర్శి పి దుర్గయ్య అడవిదేవులపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

# ఉరిసుకొని తల్లి కూతుర్లు ఆత్మహత్య

తల్లి ప్రేజా,కుమార్తెలు మెహక్,మెనురూల్



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 23(తరంగాలు) ఖమ్మం :** ఖమ్మం జిల్లా మదిర మండలం నిదానపురంలో దారుణమైన ఘటన చోటుచేసుకుంది. తల్లితోపాటు ఇద్దరు కూతుర్లు ఆత్మహత్య చేసుకుని చనిపోయారు. వివరాల్లోకి వెళితే ఓ దొంగతనం కేసులో భర్త బాజీ ని పోలీసులు తీసుకెళ్లారు.మృతురాలని కూడా ఖమ్మం రమ్మని చెప్పిన పోలీసులు.భర్తను పోలీసులు తీసుకువెళ్లడంతో పాటు తనను కూడా రమ్మని చెప్పడంతో అవమాన భారంతో ఇంట్లోకి వెళ్లిన మృతురాలు ఇరువురు పిల్లలను హత్య చేసి తాను ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు తెలిపారు.అయితే వీరి ఆత్మహత్యలపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# పేరు మహమ్మద్ పట్నం మీసేవ నిర్వహించేది కేసముద్రం




**కేసముద్రం,జనవరి 23, (తరంగాలు)** కేసముద్రం మండలం మహమ్మద్ పట్టణ మీ సేవ కేంద్రం సాంక్షన్ ఇక్కడ సేవా కార్యక్రమాలు నిర్వహించవలసిన మీసేవ కేంద్ర వ్యవస్థాపకుడు మా గ్రామంలో కాకుండా మాకు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో కేసముద్రంలో మీసేవ కార్యక్రమాల నిర్వహించడం వల్ల మా గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇట్టి విషయంపై గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్టగడుపుల యాకూబ్, ఉపాధ్యక్షులు సిలివేరి లింగయ్య ,కేసముద్రం. ఎమ్మార్వో దామోదర్ ఫిర్యాదు చేయడం జరిగింది.

# కామన్ డైట్ మెనూను పకడ్బందీగా అమలు చేయాలి

-అడిషనల్ కలెక్టర్ లెనిల్ వత్సల్ టోప్పో





**కేసముద్రం, జనవరి 23, (తరంగాలు)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కామన్ డైట్ నూతన మెనూను పకడ్బందీగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ లెనిల్ వత్సల్ టోప్పో హాస్టల్ ఆఫీసర్లను ఆదేశించారు. గురువారం కేసముద్రం మండలంలోని మహాత్మా జ్యోతి బా పూలే తెలంగాణ వెనక బడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాటశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్, కిచెన్ గదులు, టాయిలెట్స్, క్లాస్, స్టడీ రూమ్స్ పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన అందించాలన్నారు. చుట్టూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, రాత్రి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, స్వచ్ఛమైన ఆర్వో ప్లాంట్ వాటర్ నీరు విద్యార్థులకు అందించాలని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం విద్యార్థులందరికీ వైద్యపరీక్షలు నిర్వహించాలని, విద్యతోపాటు మానసిక వికాస తరగతులు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఇట్టి తనిఖీలో స్థానిక ఎం.పి.డి.ఓ, క్రాంతి,ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

-తలకొప్పుల సైదులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిర్యాలగూడ



**తరంగాలు న్యూస్ మిర్యాలగూడ.చంద్రమౌళి** ప్రభుత్వ పాఠశాలలను అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు తెలిపారు .మిర్యాలగూడ మండలంలోని కాల్వపల్లి గ్రామంలో అంగన్వాడి విద్యార్థులకు ప్రభుత్వ అందించిన దుస్తులను మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య యాదవ్ అంగన్వాడి సూపర్వైజర్ హేమతో కలిసి పంపిణీ చేశారు. గత ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు విద్యార్థుల మెస్ చార్జీలు రెండింతలు పెంచారని తెలిపారు. గౌరవ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గారు నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారని, ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి లబ్ధి చెందాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊగ్గిడి అంజయ్య యాదవ్, బడేటి నాగరాజు, జంగిలి లింగయ్య యాదవ్, జెట్టి వెంకటయ్య , అంజయ్య ,సాదినేని అంజయ్య అంగన్వాడి టీచర్ ఇంద్రపల్లి సైదమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘానికి లక్ష రూపాయలు విరాళం వద్దిరాజు రవిచంద్ర



**కేసముద్రం, జనవరి 23, (తరంగాలు)** కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామంలో శ్రీగౌడ సంఘ కమ్యూనిటీ విగ్రహ ప్రతిష్టకు రూపాయలు (100,000-) ఆర్థిక విరాళం గురువారం హైదరాబాద్ లో గాయత్రి గ్రానైట్ అధి నే త రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అందజేశారు. ఈసందర్భంగా వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టకు తన వంతుగా విరాళం లక్ష రూపాయలు అందజేయడం జరుగుతుంది అని అన్నారు. అలాగే విగ్రహ ప్రతిష్టకు ఇంటికన్నె గౌడ సంఘం తరపున ఎంపీ వద్ది రాజు రవిచంద్ర ను ఆహ్వానించడం జరిగింది ... ఈ కార్యక్రమంలో పెదగాని వెంకటేశ్వర్లు కారు పోతుల యాకయ్య కోతి బాల జగన్ గౌడ్ నలమసా సందీప్ కోతి సాయి చిర్ర సందీప్ తదితరులు ఉన్నారు..

## బిజినెస్

### మార్కెట్లోకి సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25.. ధర, ఫీచర్లు ఇవే



దక్షిణ కొరియా స్మార్ట్‌ఫోన్ తయారీ దిగ్గజం సామ్‌సంగ్.. తమ పాపులర్ బ్రాండ్ గెలాక్సీ సిరీస్‌లో ఎస్25 మోడళ్లను ఆవిష్కరించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో బుధవారం రాత్రి వీటిని మార్కెట్‌లోకి లాంఛ్ చేసింది. ఎస్25, ఎస్25 ప్లస్, ఎస్25 అల్ట్రా పేరిట ఈ ఫోన్లను పరిచయం చేసింది. మరిన్ని ఆధునిక ఫీచర్లతో వచ్చిన ఈ కొత్త సిరీస్ ఫోన్ల ధర, ఫీచర్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**ఎస్25, ఎస్ 25ం ఫోన్ల ధర, ఇతర వివరాలు..**

సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25, ఎస్ 25ం ఫోన్లు 12జీబీ ర్యామ్ం256జీబీ స్టోరేజ్, 12జీబీం512జీబీ వేరియెంట్లలో అందుబాటులోకి రానున్నాయి. ఈ ఫోన్లు ఐస్‌బ్లూ, మింట్, సిల్వర్ షాడో కలర్స్‌లో లభించనున్నాయి. ఎస్ 25లో 6.2 అంగుళాల ఫుల్‌హెచ్‌డీ డైనమిక్ అమోలేడ్ డిస్‌ప్లే, 120%ఎ౦% రిఫ్రెష్ రేట్, 2,600 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఉన్నాయి. ఇక ఎస్ 25ంలో 6.7 అంగుళాల డిస్‌ప్లే ఇచ్చారు. ఈ రెండు ఫోన్లు స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్, ఆండ్రాయిడ్ 15 ఆధారిత వన్ యూఐ 7పై పనిచేస్తాయి.

50 ఎంపీ ప్రైమరీ కెమెరా, 12 ఎంపీ అల్ట్రావైడ్ కెమెరా, 10 ఎంపీ టెలిఫొటో కెమెరాలు ఉంటాయి. సెల్ఫీల కోసం 12 ఎంపీ కెమెరా ఉంటుంది. ఇక ఎస్ 25 ఫోన్లో 25 వాట్స్‌కి సపోర్ట్ చేసే 4000 ఎమ్‌ఏహెచ్ బ్యాటరీ ఉంది. అదేవిధంగా ఎస్ 25ంలో 45 వాట్స్‌కు సపోర్ట్ చేసే 4,900 ఎమ్‌ఏహెచ్ బ్యాటరీ ఉంది. ఈ రెండు ఫోన్లు వైర్‌లెస్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తాయి. ఏడేళ్ల వరకూ సెక్యూరిటీ అప్‌డేట్‌లు ఇచ్చారు. ధర విషయానికొస్తే.. భారత్‌లో ఎస్ 25 ఫోన్ల ప్రారంభ ధర రూ.80,999గా ఉంది. ఎస్ 25ం బేసిక్ మోడల్ ధర రూ.99,999 నుంచి ప్రారంభమవుతుంది. ఇక ఈ ఫోన్లు ఫిబ్రవరి 7 నుంచి అందుబాటులో ఉండనున్నట్లు కంపెనీ ప్రకటించింది.

## 365 వ్యాలిడిటీతో బీఎస్ఎన్ఎల్ సరికొత్త కొత్త ప్లాన్..! ఫుల్ డిటెయిల్స్ ఇవే..!

ప్రభుత్వరంగ టెలికం దిగ్గజం టెలికాం సర్వీస్ ప్రొవైడర్ పోటీ కంపెనీలకు షాక్ ఇస్తున్నది. కంపెనీ మరో సరికొత్త ప్రీపెయిడ్ రీచార్జ్ ప్లాన్ జాబితాలో లాంగ్ వాలిడిటీ ప్లాన్‌ను ప్రకటించింది. తక్కువ ధరకు తీసుకువచ్చిన ఈ ప్లాన్ ఏడాది చెల్లుబాటవుతుంది. ఈ ప్లాన్‌తో తరుచుగా రీచార్జ్ చేసుకునే తిప్పలు తప్పనున్నాయి. ఇటీవల బీఎస్ఎన్ఎల్ 425 రోజుల రీచార్జ్ ప్లాన్‌ను ప్రకటించింది. ఇప్పుడు యూజర్లకు అలాంటి కొత్త ప్లాన్‌నే తీసుకురాగా.. పోటీ టెలికాం సర్వీస్ ప్రొవైడర్ కంపెనీల్లో టెన్షన్‌ను పెంచుతున్నది. బీఎస్ఎస్ఎల్ కొత్తగా 365 రోజుల వాలిడిటీ ప్లాన్‌ను పరిచయం చేసింది. ఇందులో యూజర్లకు రూ.1999తో రీచార్జ్ చేసుకుంటే మొత్తం 600 జీబీ డేటా, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. అలాగే, అన్‌లిమిటెడ్ కాలింగ్ సౌకర్యం ఉంటుంది.యూజర్లు ఎక్కువగా ఎలాంటి పరిమితి లేకుండా డేటా, కాలింగ్‌ను ఆస్వాదించాలని కోరుకుంటారు. ఈ క్రమంలో ఇది యూజర్లకు ఫీచర్ రిచ్ ప్యాకేజీని అందిస్తున్నది. స్మార్ట్‌ఫోన్స్ ఎక్కువగా వాడే వారికి ఇది అత్యుత్తమ ప్లాన్ అని బీఎస్ఎన్ఎల్ పేర్కొంటుంది.




ఒక్కసారి రీచార్జ్ చేస్తే 365 రోజులు చెల్లుబాటవుతుందని.. పదే పదే రీచార్జ్ చేయాల్సిన అవసరం ఉండదని చెబుతున్నది. ఈ ప్లాన్‌లో అపరిమిత లోకల్, ఎస్‌టీడీ, రోమింగ్ వాయిస్ కాల్ సౌకర్యం ఉంటుంది. ఇక రోజూ వంద ఎస్ఎంఎస్‌లు పంపేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్లాన్‌లో హైలెట్ 600 జీబీ డేటా. ప్రతి రోజు 1.5 జీబీ కంటే ఎక్కువగా డేటా అందుతుంది. అలాగే, కాలర్ టూన్స్ సహా వాస్ సేవలు సైతం పొందవచ్చు. ఇతర టెలికాం సర్వీస్ ప్రొవైడర్ కంపెనీల ప్లాన్‌లతో పోలిస్తే.. ఈ ప్లాన్ చౌకగా ఉంటుందని టెలికాం దిగ్గజం పేర్కొంటుంది.

## ఫిబ్రవరి నుంచి మారుతి కార్ల ధరలు పెంపు..

**-గరిష్టంగా ఎంతంటే..?**

ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి వచ్చే నెల నుంచి వివిధ మోడల్ కార్ల ధరలు రూ.32,500 చొప్పున పెంచుతున్నట్లు గురువారం ప్రకటించింది. ఇన్‌పుట్ కాస్ట్‌లు, ఆపరేషనల్ ఖర్చులు పెరిగిపోవడంతో వచ్చేనెల ఒకటో తేదీ నుంచి ధరల పెంపు అమల్లోకి వస్తుందని మారుతి సుజుకి రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. సవరించిన ధరల ప్రకారం మారుతి సుజుకి సెలెరియో రూ.32,500, ప్రీమియం మోడల్ ఇన్‌విక్టో ధర రూ. 30,000 పెరగనున్నది. మారుతి సుజుకి పాపులర్ మోడల్




వ్యాగన్‌ఆర్ రూ.15,000, స్విఫ్ట్ ధర రూ. 5,000 పెరుగుతుంది. ఇక పాపులర్ ఎస్‌యూవీల్లో బ్రెజా కారు ధరూ. 20,000 , గ్రాండ్ విటారా రూ.25,000 పెరుగుతాయి. ఎంట్రీ లెవల్ స్మార్ట్ కారు ఆల్టో కే10 కారు ధర రూ.19,500, ఎస్ %-% ప్రెస్సో రూ.5,000 పెరుగుతుందని మారుతి సుజుకితన రెగ్యులేటరీలో తెలిపింది. ప్రీమియం కంపాక్ట్ మోడల్ కారు బాలెనో ధర రూ.9,000 పెరుగుతుంది. కంపాక్ట్ ఎస్‌యూవీ ఫ్రాంక్స్ ధర రూ.5,500, కంపాక్ట్ సెడాన్ కారు డిజైర్ ధర రూ.10,000 పెరుగుతుందని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. ఎంట్రీ లెవల్ ఆల్టో కే10 కారు రూ.3.99 లక్షలు (ఎక్స్ షోరూమ్), ఇన్‌విక్టో రూ.28.92 లక్షలకు చేరుకుంది.

## టీ20ల్లో అర్షదీప్ ఆల్‌టైమ్ రికార్డ్?

టీమ్ఇండియా యంగ్ పేసర్ అర్షదీప్ సింగ్ కెరీర్?లో అద్భుత రికార్డ్ సృష్టించాడు. టీ20ల్లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్?గా ఘనత సాధించాడు. కోల్?కతా ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఇంగ్లాండ్?తో జరుగుతున్న తొలి టీ20లో అర్షదీప్ ఈ రికార్డు సాధించాడు. 2.5 ఓవర్ వద్ద బెన్ డకెట్?ను పెవిలియన్ పంపిన అర్షదీప్ ఈ మైలురాయి అందుకున్నాడు. ఈ క్రమంలో స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ (96 వికెట్లు)ను అధిగమించాడు. ప్రస్తుతం అర్షదీప్ 61 మ్యాచ్?ల్లో 97 వికెట్లు నేలకూల్చాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 132 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ జాస్ బట్లర్ (68 పరుగులు, 44 బంతుల్లో) ఒక్కడే హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. మిగతా బ్యాటర్లంతా భారత బౌలర్ల ముందు నిలవలేకపోయారు. ఫిల్ సాల్ట్ (0), బెన్ డకెట్ (4), లివింగ్?స్టోన్ (0), జకొబ్ బెతేల్ (7) జిమ్మి ఓవెటన్ (7) వరుసగా విఫలమయ్యారు. తొలుత అర్షదీప్ సింగ్ వికెట్ల వేట ప్రారంభించగా, తర్వాత వరుణ్ చక్రవర్తి బ్రేక్ ఇచ్చాడు. ఇన్నింగ్స్ మూడో ఓవర్?కే రెండు వికెట్లు కోల్పోయినా, ఇంగ్లాండ్ దూకుడుగా ఆడింది. ఈ క్రమంలో 7 ఓవర్లకే జట్టు



స్కోర్ 60 దాటింది. ఇక ఎనిమిదో ఓవర్లో వరుణ్, హ్యారీ బ్రూక్ (17 పరుగులు), లివింగ్ స్టన్ (0)ను క్లీన్ బౌల్డ్ చేసి ఇంగ్లాండ్?ను దెబ్బ కొట్టాడు. ఆ తర్వాచ అక్షర్ లైన్?లోకి వచ్చాడు. ఇలా టీమ్ఇండియా కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి ప్రత్యర్థిని స్వల్ప స్కోర్?కే పరిమితం చేసింది. వరుణ్?కు 3 వికెట్లు దక్కగా, అర్షదీప్ , హార్దిక్ పాండ్య , అక్షర్ పటేల్ తలో 2 వికెట్లు పడగొట్టారు.

భారత్ తరఫున టీ20ల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్లు

అర్షదీప్ సింగ్ - 97 వికెట్లు (61 మ్యాచ్?లు)

యుజ్వేంద్ర చాహల్ - 96 వికెట్లు (80 మ్యాచ్?లు)

## గాయపడ్డ వెంకటేశ్ అయ్యర్

రంజీ ట్రోఫీ మిగతా మ్యాచ్‌లకు దూరమయ్యే ఛాన్స్ ఐపీఎల్-2025కు ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుకు భారీ షాక్. ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్ వెంకటేశ్ అయ్యర్ గాయపడ్డాడు. ప్రస్తుతం జరుగుతోన్న రంజీ ట్రోఫీ మ్యాచ్ లో అతడికి దెబ్బ తాకింది.ప్రస్తుత రంజీ ట్రోఫీ సీజన్ లో భాగంగా గ్రీన్‌ఫీల్డ్ స్టేడియం వేదికగా మధ్యప్రదేశ్ జట్టు.. కేరళ జట్టుతో తలపడింది. ఈ మ్యాచ్ లో మధ్యప్రదేశ్ కు ప్రాతినిధ్యం వహిస్తోన్న వెంకటేశ్ అయ్యర్.. జట్టు స్కోర్ 50/4 ఉన్న సమయంలో బ్యాటింగ్ కు వచ్చాడు. జట్టును మంచి స్కోరు అందించాలనే ఉద్దేశంతో బ్యాటింగ్ చేస్తుండగా.. అతడి కుడి కాలి చీలమండకు గాయమైంది. మూడు బంతులు ఎదుర్కోగానే అతడి గాయం తగిలింది. దీంతో అతడు నొప్పితో విల్లవిల్లాడుతూ కిందపడిపోయాడు. వెంటనే ఫిజియో



వచ్చి చికిత్స అందించారు. కానీ నొప్పి మాత్రం తగ్గలేదు. ఇక చేసేదేమిలేక అతడు మైదాన్ని వీడాల్సి వచ్చింది. ఈ గాయం వల్ల అయ్యర్ మిగిలిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లకు దూరమయ్యే ఛాన్స్ ఉంది. అయితే వెంకటేశ్ కు అయిన గాయం కేకేఆర్ ఫ్యాన్స్ ను ఆందోళనకు గురిచేస్తుంది. ఎందుకంటే ఐపీఎల్ దగ్గర పడుతోంది. పైగా గత సీజన్‌లో కేకేఆర్ ఛాంపియన్‌గా నిలవడంలో అతడే కీలకంగా వ్యవహరించాడు. దీంతో మెగా వేలంలో రూ.23.75 కోట్లు భారీ ధర వెచ్చించి మరీ వెంకటేశ్‌ను కేకేఆర్ కొనుగోలు చేసింది కేకేఆర్. అందుకే అతడికి గాయం త్వరగా తగ్గిపోవాలని ఆశిస్తున్నారు.

## స్పోర్ట్స్

### మహిళల భారత జట్టు జైత్రయాత్ర..

**శ్రీలంకను 60 పరుగుల తేడాతో చిత్తు చేసిన భారత**



అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్‌లో భారత జట్టు తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. ఇప్పటికే వరుసగా రెండు మ్యాచుల్లో గెలిచిన మన అమ్మాయిలు.. తాజాగా జరిగిన మ్యాచ్‌లోనూ విజయం సాధించారు. శ్రీలంకను 60 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించారు. దీంతో భారత జట్టు టోర్నీలో వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసినట్టైంది. ఈ విజయంతో సూపర్ -6లో ఎంట్రీ ఇచ్చింది. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ కు దిగింది టీమిండియా. 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 118 పరుగులు సాధించింది. తెలుగమ్మాయి ఓపెనర్ గొంగడి త్రిష త్రుటిలో హాఫ్ సెంచరీని చేజార్చుకుంది. 44 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 49 పరుగులు చేసింది. ఈమె మినహా ఇంకెవ్వరూ పెద్దగా రాణించలేదు. మిథిలా వినోద్ (16), జోషిత (14), కెప్టెన్ నిక్కి ప్రసాద్ (11), నామమాత్రపు పరుగులు చేశారు. భవికా (7), ఆయుషి (5), కమలిని (5) నిరాశ పరిచారు. లంక బౌలర్లలో ఏసేని తలగునే, ప్రముది, లిమాన్స తిలకరత్న తలో రెండు వికెట్లు తీశారు. చామోడి ప్రభోద, రష్మిక, మనుడి నానయక్కర ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. ఆ తర్వాత లక్ష్యఛేదనలో శ్రీలంక.. భారత బౌలర్ల దెబ్బకు కుప్పకూలిపోయింది. 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 58 పరుగులే చేసింది. లంక జట్టులో టాప్-5 ఉన్న బ్యాటర్లలో ఏ ఒక్కరు కూడా రెండంకెల స్కోరు చేయలేకపోయారు. పరుగులు చేయడానికి బాగా ఇబ్బంది పడ్డారు. ఫైనల్ గా ఆరో స్థానంలో బ్యాటింగ్ కు దిగిన రష్మిక సెవ్వండి మాత్రం 15 చేసింది. లంక జట్టులో ఈ ఇన్నింగ్స్ లో ఇదే టాప్ స్కోర్. టీమిండియా బౌలర్లలో షబ్నమ్ , జోషిత , పరుణికా సిసోధియా తలో రెండు తీశారు. వైష్ణవి శర్మ, ఆయుషి శుక్లా తలో ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.

MOVIES TIME
శుక్రవారం 24 ,జనవరి 2025
తరంగాలు
Tharangalu Daily News Paper



# ఏంటి బెదిరిస్తున్నారా..?

## -అభిమానులపై అనుపమ అసహనం

సోషల్ మీడియాలో సెలబ్రిటీల మీద నెటిజన్లు చేసే కామెంట్లు ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందే. ఇక బయట హీరోయిన్లు కనిపిస్తే కొంత మంది ఆకతాయిలు హద్దులు దాటుతుంటారు. ఇక హీరో హీరోయిన్లు బయటకు వచ్చే ముందే టైట్ సెక్యూరిటీతో వస్తుంటారు. అందుకే ఈ బౌన్సర్ల కల్చర్ కూడా ఎక్కువగా పెరిగింది. అభిమానం పేరుతో కొంత మంది ఆకతాయిలు చేసే చేష్టలు హద్దులు దాటుతుంటాయి. తాజాగా అనుపమ సింపుల్‌గా ఎంట్రీ ఇచ్చే ప్రయత్నం చేసింది. ఇక అనుపమ పరదా మూవీతో త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనుపమ సింపుల్‌గా ఎలాంటి బంధోబస్తు లేకుండా వచ్చేసింది. ఇలా సినిమాలో వాడిన వాహనంతో అనుపమ సినిమాలోని గెటప్‌తోనే ఎంట్రీ ఇచ్చింది. దీంతో అనుపమని అభిమానులు చుట్టు ముట్టేశారు. దీంతో వాహనం ఎక్కువ వేగంగా ముందుకు వెళ్లలేకపోయింది. దీంతో అనుపమను ఫోటోలు తీసుకోవడం, సెల్ఫీలు తీసుకోవడం, హాయ్ చెప్పండి.. బాయ్ చెప్పండి అంటూ ఇలా అభిమానులు ఇష్టమొచ్చినట్టుగా ప్రవర్తిస్తూ వచ్చారు. దీంతో అనుపమ నవ్వుతూనే వారి మీద అసహనం వ్యక్తం చేసింది. ఏంటి? బెదిరిస్తున్నారా? హాయ్ చెప్పు.. బాయ్ చెప్పు.. అని బెదిరిస్తున్నారా? అంటూ అనుపమ తన కోపాన్ని ఆపుకుంటూనే నవ్వుతూ కౌంటర్లు వేసింది. ప్రస్తుతం అనుపమ వీడియో అయితే నెట్టింట్లో బాగానే ట్రెండ్ అవుతోంది. అనుపమకు హిట్లు వచ్చినా, ఫ్లాపు వచ్చినా కూడా గ్రాఫ్ పెరగడం లేదు.. తగ్గడం లేదు. ఎప్పుడూ అదే గ్రాఫ్‌ను మెయింటైన్ చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. కార్తికేయ 2, 18 పేజీస్ అంటూ మంచి హిట్లు వచ్చాయి. అయినా కూడా అనుపమకు అనుకున్న రేంజ్‌లో మళ్లీ సినిమాలు పడలేదు. ఆమె కూడా చాలా సెలెక్టివ్‌గా స్క్రిప్ట్‌లను ఎంచుకుంటున్నట్టుగా కనిపిస్తోంది. అందుకే ఈ పరదా మూవీని ఏరికోరి మరీ చేసింది. సుబ్బు పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుందని అనుపమ పరదా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో చెప్పిన మాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.



# మరో వెబ్‌సిరిస్‌లో సమంత

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో ఒకరు సమంత. సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. సమంత క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం యూఎస్ టూర్‌లో ఉన్న విషయం తెలిసిందే. యూఎస్‌లో తన వర్కవుట్ సెషన్‌తోపాటు ఇతర కార్యకలాపాల గురించి అప్‌డేట్స్‌ను నెట్టింట షేర్ చేసుకుంది. అయితే సామ్ తన లాంగ్ ట్రిప్ వెకేషన్ ముగించుకొని ఇండియాకు తిరిగొచ్చేసింది. బుధవారం చెన్నై, ముంబైలో జరిగిన ఈవెంట్స్‌లో పాల్గొన్నది. చెన్నైలోని సత్యభామ యూనివర్సిటీలో వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ కోసం చెన్నై సూపర్ చాంప్స్ జెర్సీని లాంచ్ చేసింది. ఈవెంట్ ముగిసిన తర్వాత ముంబైకి పయనమైంది. మళ్లీ చాలా కాలం తర్వాత తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది. ఇప్పుడీ అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు సామ్ అభిమానులు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు.



# సినిమాలకు గుడ్ బై చెప్పి పెళ్లి చేసుకొని అక్కడే సెటిల్ అవుతా..

## -మనసులో మాట చెప్పిన జాన్వీ

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ప్రస్తుతం తెలుగులో సినిమాలు చేస్తూ బిజీగా మారుతుంది. ఇటీవలే దేవర సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర సినిమాకు కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది ఈ చిన్నది. అలాగే ఇప్పుడు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న సినిమాలోనూ జాన్వీ కపూర్ హీరోయిన్ గా చేస్తుంది. బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలవ్వనుంది. అటు బాలీవుడ్ లో ఇటు టాలీవుడ్ లో సినిమాలు చేస్తూ బిజీగా ఉంది జాన్వీ. తాజాగా జాన్వీ చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీలో తెగ వైరల్ అవుతున్నాయి. పెళ్లి చేసుకోని సెటిల్ అవ్వాలనుకుంటున్నట్టు తెలిపింది జాన్వీ.జాన్వీ కపూర్‌కి తిరుపతి అంటే ప్రత్యేక అభిమానం ఉన్న విషయం తెలిసిందే. ఈ విషయాన్నిఆమె ఎప్పటికప్పుడు వెల్లడిస్తూనే ఉన్నారు. ఇప్పటికే తిరుపతికి పలుసార్లు వచ్చింది ఈ ముద్దుగుమ్మ. అంతేకాదు తిరుపతిలో పెళ్లి చేసుకోవాలని ఉందని తన కోరికను కూడా తెలిపింది ఈ బ్యూటీ. తాజాగా జాన్వీ మాట్లాడుతూ.. తిరుపతిలోనే సెటిల్ అవ్వాలని ఉందని తెలిపింది. పెళ్లి తర్వాత నటనకు స్వస్తి చెప్పాలనే ఆలోచనలో కూడా ఉన్న అని చెప్పుకొచ్చింది జాన్వీ. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.తాజాగా కరణ్ జోహార్ షోలో జాన్వీ మాట్లాడుతూ.. 'పెళ్లి చేసుకుని తిరుమలలో భర్తతో సెటిల్ అవ్వాలి. ముగ్గురు పిల్లతో హాయిగా గడపాలి, ప్రతిరోజూ అరటి ఆకులో అన్నం తినాలి, గోవిందా గోవిందా అని స్మరించుకోవాలి. అలాగే మణిరత్నం సినిమాల సంగీతం వింటూ కూర్చోవాలి' అని జాన్వీ కపూర్ తెలిపింది. అయితే ఇందులో రొమాంటిక్ ఇష్యూ ఏంటనేది పక్కనే కూర్చున్న కరణ్ జోహార్ కు తెలియలేదు. 2018లో విడుదలైన 'ధకడ్' సినిమాతో జాన్వీ ఎంట్రీ ఇచ్చింది.ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా ఉంది.



# ఒకప్పుడు సేల్స్ గర్ల్..

# ఇప్పుడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్..

తండ్రి దక్షిణాదిలో ఫేమస్ నటుడు. హీరోతో పాటు సహాయక నటుడిగా సుమారు 50కు పైగా సినిమాల్లో యాక్ట్ చేశాడు. ఇక ఈ నటుడి సోదరి కూడా ఫేమస్ నటినే. దాదాపు 500కు పైగా సినిమాల్లో నటించింది. సాధారణంగా ఇలాంటి సినిమా బ్యాక్ గ్రౌండ్ ఉన్నవారికి జీవితం పూలపాన్పే. కానీ ఈ హీరోయిన్ స్టోరీ చాలా డిఫరెంట్. చేయిపట్టి నడిపించాల్సిన నాన్న చిన్న వయసులోనే కన్నుమూశాడు. నాన్న లేకపోయినా అన్నా అని పిలిచే అవకాశం కూడా లేకుండా ఇద్దరు సోదరులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఇంటి పోషణ కోసం సేల్స్ గర్ల్ గా పనిచేసిందీ అందాల తార. అదే సమయంలో మోడలింగ్ చేస్తూ సినిమా అవకాశాలు సంపాదించుకుంది. టీవీ షోస్, ప్రోగ్రామ్స్ చేస్తూనే గుర్తింపు తెచ్చుకుంది. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలు పెట్టి హీరోయిన్ గా తమిళ్ లో చాలానే సినిమాలు చేసింది. కానీ తెలుగు అమ్మాయి ఉండి టాలీవుడ్ లో హీరోయిన్ గా అవకాశాలు రాలేదీ అందాల తారకు. అడపాదడపా సినిమాలు చేసినా స్టార్ హీరోయిన్ గా ఎదగలేకపోయిందీ. అయితే ఇటీవల రిలీజైన ఓ సినిమాతో తెలుగు నాట కూడా ట్రెండ్ అవుతోంది. ఆమె మరెవరో కాదు సంక్రాంతికి వస్తున్నాం మూవీ ఫేమ్ భాగ్యం అలియాస్ ఐశ్వర్యా రాజేష్.ఐశ్వర్యా రాజేష్ తండ్రి రాజేష్ గతంలో నటుడిగా, హీరోగా పలు సినిమాల్లో నటించాడు. ఇక ప్రముఖ హాస్య నటి శ్రీలక్ష్మి ఈమెకు అత్తయ్య అవుతుంది. అయితే ఐశ్వర్య రాజేష్ తండ్రి ఈమె చిన్నప్పుడే మరణించారు. ఇద్దరు సోదరులురోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. దీంతో కుటుంబ పోషణ కోసం టీనేజ్ లోనే సేల్స్ గర్ల్ గా పనిచేశానని పలు సందర్భాల్లో చెప్పుకొచ్చింది ఐశ్వర్య. తండ్రి అడుగు జాడల్లోనే నడుస్తూ రాంబంటు సినిమాలో ఛైల్డ్ ఆర్టిస్ట్ గా నటించింది ఐశ్వర్య.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**